విశాలాంధ్ర	దిన పత్రిక	
చందా వివరాలు	16 పైసలు	
	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 4-88	రు 5-20
3 నెలలకు	14-60	15-60
6 నెలలకు	29-20	31-20
సంవత్సరమునకు	58-40	62-40
ఆదివారం సంచిక 18 పైసలు		

VISALAANDHRA Phone No. 7530 [illegible] *** Regd No. [illegible]

విశాలాంధ్ర

ఠం4333

సంపుటి 23 సంచిక 292 | విజయవాడ 19-1-74 శనివారం | 4 పేజీలు 16 పైసలు

రాజ్‌కోట్ కాల్పుల్లో ఒకరి మృతి

అహమ్మదాబాద్ జనవరి 18

ఈ రోజు రాజ్‌కోట్‌లో పోలీసులు నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు. కాల్పుల్లో ఒక వ్యక్తి మరణించినట్లు ఇక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి. అధిక ధరలకు నిరసనగా జనసంఘ్ పిలుపుపై నేడు రాజ్‌కోట్‌లో బంద్ జరిగింది. అనంతరం పట్టణంలో 12 గంటలపాటు కర్ఫ్యూ విధించారు.

వెనుకబడిన ప్రాంతాల సత్వరాభివృద్ధికి ప్రత్యేక పరిగణన

రాష్ట్రశాసనసభా సమావేశాలను ప్రారంభిస్తూ ఐదవ ప్రణాళికకు అదనపు కేంద్రసాయానికై గవర్నర్ విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జనవరి 18

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల సత్వర అభివృద్ధికి ప్రత్యేక పరిగణనయిచ్చి కేంద్రం అదనంగా సాయం చేయాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ నేడు ఉభయ శాసనసభల సంయుక్త సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం, షట్సూత్ర పథకం అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవడం యిప్పటికే ప్రారంభించిందని ఆయన చెప్పారు.

ఆయన షట్సూత్ర పథకాన్ని ఆందోళనల మూలకారణాలను తొలగించడానికి తీసుకున్న సాహసోపేత చర్యగా అభివర్ణించారు.

ఆ పథకానికి రాష్ట్ర వ్యాపితంగా ప్రజా తోడ్పాటు లభించిందన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు.

పథకంలో పేర్కొన్న మేరకు రాష్ట్ర ప్రణాళికా బోర్డు, మూడు ప్రాంతాలకు మూడు ప్రణాళికా అభివృద్ధి కమిటీలు ఏర్పాటుచేయటం జరిగింది. వెనుకబడిన ప్రాంతాల సత్వరాభివృద్ధికి తగిన కార్యక్రమాలు రూపొందించడమే రాష్ట్ర ప్రణాళికా బోర్డు ప్రాంతీయ అభివృద్ధి కమిటీల ప్రధాన కర్తవ్యంగా వుంటుంది.

జంట నగరాల అభివృద్ధికి వుద్దేశించిన పట్టణ ప్రాంత అధికార సంస్థను ఏర్పాటు చేయడానికి అవసరమైన బిల్లును ప్రస్తుత శాసనసభ సమావేశంలోనే ప్రవేశ పెట్టడం జరుగుతుంది.

పార్లమెంటు ఆమోదించిన రాజ్యాంగం 32 వ సవరణ నిబంధనలు ప్రస్తుత సమావేశంలోనే - ధృవీకరణ కోసం సభ ముందుకు వస్తుంది.

రాష్ట్ర ప్రణాళిక

రాష్ట్ర ముసాయిదా ఐదవ ప్రణాళికలోని ప్రతిపాదనలకు సంబంధించి ఆరవ ఆర్థిక కమిషన్ సిఫార్సులను దృష్టిలో పెట్టుకుని అంతిమ నిర్ణయాలు తీసుకొనవలసివుంటుంది. ప్రణాళికేతర కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన మొత్తంలో గణనీయభాగాన్ని రాష్ట్రం పొందడానికి ఆర్థిక కమిషన్ సిఫార్సులు అవకాశం కల్పిస్తున్నాయి. ఏది ఏమైనా ఐదవ ప్రణాళికా అమలుకు అత్యున్నత ఆర్థిక క్రమశిక్షణ, అదనపు వనరుల సమీకరణకు తీవ్ర కృషి అవసరం.

రాష్ట్ర ఐదవ ప్రణాళికకు కేంద్ర సాయం నిర్ణయించే సందర్భంగా, రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలు విస్తారంగావున్న విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించడం జరగవలసివుందని ఆశిస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి యీ ప్రణాళిక కీలకపాత్ర వహిస్తుంది.

ముఖ్యంగా ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాల రంగంలో అవసరమైన పెట్టుబడులు పెట్టినట్లైతేనే ఉత్తరోత్తరా రాష్ట్రం అవిచ్ఛిన్నంగా అభివృద్ధి చెందగలదు.

గత కొద్ది సంవత్సరాలుగా రాష్ట్రం తీవ్రమైన ప్రకృతి వైపరీత్యాలకు గురి అయింది. 60 కోట్ల మేరకు కరవు నివారణ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

భూ సంస్కరణలు

భూసంస్కరణల చట్టాలను సత్వరమే అమలుపరచడం జరుగుతుంది. ఇంతకు ముందు రాష్ట్ర ఉభయ శాసన సభలు ఆమోదించిన భూసంస్కరణల బిల్లుకు కొన్ని సవరణలు చేస్తూ రూపొందించిన బిల్లును త్వరలోనే సభలో ప్రవేశపెట్టడం జరుగుతుంది.

పారిశ్రామికరంగం

రాష్ట్రంలో కేంద్ర రంగంలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఈ విషయాన్ని కేంద్రానికి తెలియ పరచడంకూడా జరుగుతున్నది.

విశాఖపట్నం ఉక్కు ఫాక్టరీ నిర్మాణ పనిని వచ్చే నెలలో త్వరితం చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రు 18 కోట్ల ఖర్చుతో విజయవాడవద్ద రైల్వే వ్యాగన్ మరమ్మతు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు. సింగరేణి కాలరీస్ అభివృద్ధికి విస్తారమైన పథకాలను చేపడతారు.

అలాగే కాకినాడలో ప్రైవేటురంగంలో ఎరువుల కర్మాగారం స్థాపించబడుతుంది. ఎరువుల సరఫరాను అధికం చేయడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నది. పారిశ్రామికీకరణద్వారా ఆర్థిక కార్యకలాపాలను అభివృద్ధి చేయడం అత్యవసరం. పారిశ్రామికరంగంలో పెట్టుబడులను వృద్ధిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సర్కిళ్ల అభివృద్ధి కార్పొరేషన్‌ను కూడా త్వరలో ఏర్పాటు చేయనున్నది. ప్రభుత్వ రంగంలో మూడు సిమెంటు ఫాక్టరీల స్థాపనకు కేంద్రం అనుమతికోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

5 లక్షల మందికి ఉపాధికల్పనా పథకం క్రింద అనేక కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలకు రు. 6½ కోట్లు ఖర్చవుతుంది. 69 వేల మందికి ఉద్యోగాలు దొరుకుతాయి.

షెడ్యూల్ కులాల ప్రయోజనాలకోసం ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

ధరలు

అత్యవసర వస్తువుల కొరత, అధిక ధరలు అన్నవి ప్రజానీకానికి, ఆందోళనకు ప్రధాన కారణంగా ఉంటున్నాయి. సరఫరాలు అధికం చేయడానికి, పంపిణీ విధానాన్ని క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

అక్రమ వ్యాపారానికి, దొంగనిలవలకు, కల్తీలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం "వెనుకాడదు".

ప్రస్తుత సమావేశంలోనే వేతనాల చెల్లింపు అవర్తుల తొలగింపు సవరణ బిల్లు (1974) మోటార్ వాహనాల పన్ను సవరణ బిల్లు (1974) చెరకు సరఫరా అమ్మకాల క్రమబద్ధ బిల్లు (1974) కూడా పరిశీలనకు వస్తాయి.

ఇదీ లోకం

"నిరుడు కరువు రోజుల్లోనే మనం రూపాయికి కిలో బియ్యం సప్లయి చేశారు. పంటలు బాగా పండాయంటున్నారుకదా మరి ధరెందుకు తగ్గలేదూ అని ?"

బ్రిటన్‌లో ఎన్నికలు ?

లండన్, జనవరి 17

బ్రిటన్‌లో సాధారణ ఎన్నికలు జరిపే విషయమై తన నిర్ణయాన్ని నేడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో ప్రధాన మంత్రి ఎడ్వర్డ్ హీత్ తన సహచరులకు తెలియ జేసినట్లు పరిశీలకులు, రాజకీయ వర్గాల ద్వారా తెలుస్తుంది.

నానాటికీ తీవ్రమౌతున్న ఆర్థిక సంక్షోభాన్ని గురించి ఆయన మంత్రివర్గ సహచరులతో చర్చించినట్లు తెలుస్తుంది.

దేశాన్ని పరిపాలిస్తున్నది ట్రేడ్‌యూనియన్లా లేక ప్రభుత్వమా అన్న సమస్యపై ఆకస్మికంగా ఎన్నికలు జరపవచ్చునని పుకార్లు వ్యాపించాయి. ఇందువలన ఏర్పడిన అనిశ్చిత పరిస్థితి తొలగించుటకు వచ్చే 24 గంటల్లో ఆయన ఒక ప్రకటన చేయవచ్చునని భావిస్తున్నారు.

అసలు ఎన్నికలు జరపాలా వద్దా అనే విషయానికి వచ్చేముందు కనీసం మరొక సారి ట్రేడ్‌యూనియన్ నాయకులతో చర్చలు జరిపే అవకాశం కూడా వుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

పెరుగుతున్న ధరల ప్రస్తావనలేని ప్రసంగం

ప్రతిపక్షాల వ్యాఖ్య

హైదరాబాద్, జనవరి 18

రాష్ట్ర ఉభయ శాసనసభలనుద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగంలో ధరల పెరుగుదల నిరుద్యోగం తదితర సమస్యలను ప్రస్తావించకపోవటంపట్ల కమ్యూనిస్టు పక్ష నాయకులు, పలువురు ప్రతిపక్ష సభ్యులు తీవ్రఅభ్యంతరం తెలియజేశారు.

కమ్యూనిస్టు లెజిస్లేచర్‌పార్టీ నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు రాష్ట్ర గవర్నర్ ప్రసంగంపై వ్యాఖ్యానిస్తూ అత్యవసరవస్తువుల పంపిణీ ప్రస్తావన అందులో లేదు అన్నారు. నిరుద్యోగ సమస్య తీవ్రతను ప్రస్తావించలేదని అన్నారు

"ఐదవ పంచవర్ష ప్రణాళిక ప్రమాణం ఎంతవుంటుందో సూచించలేదు. ఆరు సూత్రాల పథకం క్రింద యిచ్చే ప్రత్యేకసాయం అలాగే కేంద్ర సహాయం ఎంత వుంటుందో కూడా నిర్దిష్టంగా చెప్పలేదు" అని శ్రీ కృష్ణారావు అన్నారు

ధరల పెరుగుదల, నిరుద్యోగం ఆహార ధాన్యాల టోకు వ్యాపారం స్వాధీనం వంటి సమస్యలను గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్తావించకపోవటం తీవ్రమైన విషయం అని శాసనసభలోని కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకులు శ్రీ శ్రీకృష్ణ వ్యాఖ్యానించారు.

ఏ పి సి సి మాజీ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ శాసనసభ్యులు అయిన శ్రీ జయపాల్ రెడ్డి గవర్నర్ ప్రసంగం ఆశాజనకంగా లేదన్నారు.

ప్రజలను మోసగించేందుకు తప్పుల తడకతో గవర్నర్ ప్రసంగం కూరుకుపోయి వుంది అని జనసంఘ్ శాసనమండలి సభ్యులు శ్రీ జె. యజ్ఞనారాయణ, శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి అన్నారు.

అస్పష్టమైన సూత్రాలు అసంతృప్తి కలిగించేదిగా గవర్నరు ప్రసంగం వుంది అని శాసనమండలి సభ్యులు శ్రీ యస్. రామకృష్ణయ్య అన్నారు

ధరల పెరుగుదలను అరికట్టేందుకు నిర్దిష్ట ప్రతిపాదనలు మాత్రం ఏమీ లేవు.

ఆంధ్ర సేవ వలంటీర్ల అరెస్టు

హైదరాబాద్, జనవరి 18

రాష్ట్ర శాసనసభ ముందు సత్యాగ్రహ ప్రదర్శన సందర్భంగా ఆరుగురు ఆంధ్రసేవ వలంటీర్లను పోలీసులు అరెస్టు చేశారు

ప్రదర్శకులు ప్రత్యేక రాష్ట్రం - కావాలని నినాదాలు చేశారు.

ప్రదర్శకులు టాంక్‌బండ్ శాసనసభ ఆవరణలోనికి ప్రవేశించారు

షట్సూత్ర పథకాన్ని ప్రజలకు వివరించాలి

పి.సి.సి. అడ్‌హాక్ కమిటీ విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 18

"షట్సూత్ర పథకం స్ఫూర్తిని పరిపూర్ణంగా ప్రజలకు వివరించి వారి తోడ్పాటు సమీకరించేందుకు" కాంగ్రెస్ వారు రాష్ట్రంలో పర్యటనలు సాగించాలని పి సి సి. అడ్‌హాక్ కమిటీ నేడిక్కడ తెలిపింది.

పునర్నిర్మాణం అనంతరం కమిటీ సమావేశం జరగడం ఇదే ప్రథమం

తెలుగు ప్రజలంతా "గతాన్ని మరిచి శాంతి సౌభాగ్య యుగానికై ఐక్యంగా పని చేయాలని విజ్ఞప్తి చేసింది.

కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ త్రగడ కోటయ్య తీర్మానాలను పత్రికలవారికి విడుదల చేశారు. కోర్కెల సాధనకై హింసాయుత చర్యలకు పాల్పడవద్దని "సమాజంలో అన్ని వర్గాలకు, ముఖ్యంగా యువకులు కార్మికులను" కమిటీ కోరింది. "శాంతియుత ప్రజాస్వామిక" సంస్థ పటిష్టపరచాలని విజ్ఞప్తి చేసింది. దేశ ప్రజాస్వామిక పునాదిని దెబ్బ తీసేందుకు యువకులను కార్మికులను దేశాన్ని తీవ్రవాద వర్గాలతోపాటు తీవ్రమితవాద మతతత్వ పార్టీలు రెచ్చగొడుతున్నాయని పార్లమెంటరీయేతర ఉద్యమాలకు పూనుకుంటున్నాయని హెచ్చరించింది

ధరల తగ్గింపు ఆహారధాన్యాల సంపాదన సత్వరమే చేయాలని కేంద్రాన్ని కోరింది.

భూపరిమితి చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని రైతులకు న్యాయమైన ఎరువుల కోటా అందజేయాలని తెలిపింది వృత్తి సాయం ఉత్పత్తిదార్లకు సాయపడే దృష్ట్యా రిజర్వుబ్యాంకు రుణ ఆంక్షలు సడలించాలని కేంద్రాన్ని కోరింది

తెలంగాణా ప్రాంతంలోని అంబాడీలు ఎరుకల వారిని షెడ్యూలు జాతుల జాబితాలో చేర్చాలని తెలిపింది.

అంతకుముందు శ్రీ సి రాజగోపాలాచారి పి పి సి మాజీ అధ్యక్షుడు శ్రీ కె వెంకటరత్నం, ఇంకా 8 మంది కాంగ్రెస్ వారి మృతికి సంతాపం తెలిపింది.

పి పి సి మాజీ అధ్యక్షుడు శ్రీ కె. వెంకట కృష్ణారావుకు నెలకు రు 100 పింఛను మంజూరు చేసింది

వాకౌట్

హైదరాబాదు, జనవరి 18

6 మాసాల అనంతరం జరుగుతున్న రాష్ట్ర శాసనసభ సమావేశం సందర్భంగా కొంతమంది ప్రతిపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు

జనసంఘ్ తెలంగాణా ప్రజా సమితి, ఆర్ పి ఐ పార్టీలకు చెందిన అరడజన్ మంది సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ తన ప్రసంగ పాఠం చదువుతుండగా రిపబ్లికన్ పార్టీ సభ్యురాలు శ్రీమతి టి ఈశ్వరీబాయి షట్సూత్ర పథకం ప్రతిని శాసనసభలోనే నిరసించారు. ఆమె తన సీటు నుంచిలేచి కాస్త ముందుకువెళ్ళి షట్సూత్ర పథకం ప్రతిని తగులబెట్టారు

గవర్నరు మొట్టమొదట ప్రసంగం ప్రారంభించడానికి ఉపక్రమించగానే జనసంఘ్, టి పి ఎస్ రిపబ్లికన్ సభ్యులు ఇండిపెండెంటు సభ్యులు శ్రీ పి. వి. కె. రావు ఆయన ప్రసంగాన్ని భగ్నం చేసే దానికి విఫలయత్నం చేశారు

తెలంగాణా జిందాబాద్-ఆంధ్ర జిందాబాద్ - ప్రత్యేక రాష్ట్రం కావాలి - అంటూ వారు కేకలు వేశారు

గవర్నర్ వీరి కేకలను ఖాతరు చేయకుండా తన ప్రసంగాన్ని నిరాఘాటంగా కొనసాగించారు. అనంతరం వారు వాకౌట్ చేశారు

వారు అలా వాకౌట్ చేస్తుండగా కమ్యూనిస్టు సభ్యులు "సమైక్యరాష్ట్రం జిందాబాద్" అంటూ నినాదాలిచ్చారు

శాసనసభ స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి, శాసనమండలి చైర్మన్ శ్రీ రామస్వామి గవర్నర్‌ను సభలోకి తోడుకొని వచ్చారు.

అచ్చులో వున్న ఆరున్నర పేజీల ప్రసంగ పాఠాన్ని ఆయన 12 నిముషాలలో చదివారు

హర్యానా శాసనసభ వాయిదా

చండీగర్ జనవరి 18

హర్యానా శాసనసభ నేడు నిరవధికంగా వాయిదా పడింది. రెండు వారాల పాటు బడ్జెటు సమావేశం జరిగింది

భారత్‌చే ఎస్సో షేర్ల కొనుగోలు

న్యూఢిల్లీ, జనవరి 18

మూడు విదేశీ నూనెకంపెనీలను స్వాధీనం చేసుకోవడంలో మొదటి చర్యగా భారత్ ప్రభుత్వం నేడు ఎస్సో కంపెనీలోని 74 శాతం ఈక్విటీ షేర్ల కొనుగోలుకు అంగీకరించింది

ఏడేళ్ళలో ఆరు దఫాలుగా ఈ షేర్ల కొనుగోలుకు చెల్లింపు జరుగుతుంది. ఏడేళ్ళ తర్వాత మిగతా 26 శాతాన్నికూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. దానితో యీ అమెరికా సంస్థ పూర్తిగా భారత్ స్వాధీనంలోకి వస్తుంది

బర్మాషెల్ కాల్టెక్స్ కంపెనీలలోకూడా ఎస్సోలో సాగించిన విధంగా చర్చలు జరుపగలమని నేడిక్కడి అధికార ప్రకటన సూచించింది

ఎస్సో షేర్ల కొనుగోలుపై "కొద్ది వారాల్లోనే" ఒప్పందం జరుగుతుంది. బొంబాయిలోని ఎస్సో నూనె శుద్ధి కర్మాగారాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోవడం తన 74 శాతం షేర్ల కొనుగోలు చేయడం గురించి ఎస్సో భారత్‌కు ప్రతిపాదించింది. బొంబాయిలోని ఎస్సో నూనె శుద్ధి కర్మాగారం సాలీనా 3 కోట్ల 75 లక్షల టన్నుల నూనె ఉత్పత్తి చేస్తుంది.

ఎస్సోకు చెందిన మూడు విభాగాలలో ఇప్పటికే భారత ప్రభుత్వానికి 50 శాతం షేర్లున్నాయి. వచ్చే ఏడేళ్ళ కాలానికి ఆ కంపెనీ పంపిణీ మరియు విక్రయ విభాగాలను పునర్వ్యవస్థీకరించి, ఒకే సంస్థగా రూపొందించే విషయమై ఒప్పందం జరిగింది. ఆ సంస్థ బోర్డులో ఎస్సోకు కూడా తగిన ప్రాతినిధ్యం ఉంటుంది.

వచ్చే ఏడేళ్ళలో క్రూడ్ సరఫరాలను ఆ కంపెనీ కొనసాగిస్తుంది.

రాష్ట్ర మంత్రిత్వ శాఖలకు సంప్రదింపుల సంఘాలు

హైదరాబాద్, జనవరి 18

కేంద్ర మంత్రిత్వశాఖల మాదిరిగానే రాష్ట్ర మంత్రిత్వశాఖలకు కూడా సంప్రదింపుల కమిటీలు ఏర్పాటవుతాయి

నేటిసాయంత్రం ఇక్కడ సమావేశమయిన కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈ విషయాన్ని చెప్పినట్లు తెలుస్తోంది. సమావేశం రెండు గంటలపాటు జరిగింది, ధరలు, ఎరువులు, ఇళ్ళస్థలాలు హరిజన సమస్యలపై సాధారణ చర్చ జరిగింది.

లెజిస్లేటర్ల వేతనం పెంపుకై విజ్ఞప్తి

తమకు వేతనాలు పెంచాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని శాసనసభ్యులు కోరినట్లు తెలిసింది.

ఈ విషయం పరిశీలించేందుకు కొందరు ప్రతిపక్ష నాయకులతో సమావేశాన్ని స్పీకర్ ఏర్పాటు చేశారు. లెజిస్లేటర్ల వేతనం రు. 350 నుండి రు 500 కు పెంచుతారని అభిజ్ఞ వర్గాల కథనం

కాంగ్రెస్‌లో చేరేందుకు 31 మంది దరఖాస్తు

కాంగ్రెస్‌లో సభ్యత్వంకోసం శాసనసభా ఇండిపెండెంట్ లెజిస్లేటర్లు పెట్టుకున్న దరఖాస్తులపై నిర్ణయాధికారాన్ని శ్రీ వెంగళరావుకిస్తూ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం నిర్ణయించింది. ఇలాంటివి 31 దరఖాస్తులున్నాయి.

మంత్రిత్వ శాఖకు ఏర్పాటవనున్న సంప్రదింపుల సంఘంలో లెజిస్లేచర్‌లోని అన్ని పార్టీలకు చెందిన 15 మంది సభ్యులుంటారు.

శ్రీవాత్సవ, అజీజ్ పాషాల ఎన్నిక

అఖిలభారత విద్యార్థి సమాఖ్య అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా

కొచ్చిన్ జనవరి 18

అఖిలభారత విద్యార్థి సమాఖ్య అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీ కంభూశరణ్ శ్రీవాత్సవ, శ్రీ అజీజ్‌పాషాలు గత రాత్రి ఎన్నికయ్యారు

ఇరవైమూడు సంవత్సరాల వయసుగల శ్రీ కంభూ శరణ్ శ్రీవాత్సవ పాట్నా మెడికల్ కాలేజీలో యం బి బి యస్ చివరి సంవత్సరం చదువుతున్నారు. శ్రీ అజీజ్ పాషా ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు

నిన్న యిక్కడ ముగిసిన విద్యార్థి సమాఖ్య 19 వ మహాసభలో నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్నుకోబడ్డారు

ఉపాధ్యక్షులుగా శ్రీ హరిపాల్‌సింగ్ (పంజాబ్, శ్రీ [illegible] (ఒరిస్సా), కార్యదర్శులుగా శ్రీ గోవింద నారాయణ్ శ్రీవాత్సవ (యు పి) మసీహుర్ ఆలమ్ (పశ్చిమబెంగాల్) శ్రీ కె బాలకృష్ణన్ (కేరళ) ఎన్నికయ్యారు

87 మంది సభ్యులు గల జాతీయసమితిని 25 మంది సభ్యులు గల కార్యవర్గాన్ని కూడా మహాసభ ఎన్నుకున్నది .

విద్యార్థులకు పిలుపు

కొచ్చిన్ జనవరి 18

గత రాత్రి యిక్కడ ముగిసిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య 19 వ మహాసభ ప్రస్తుత పరీక్ష విధానంలో మార్పుల కోసం దేశ వ్యాపిత ఆందోళనను నిర్వహించవలసిందిగా విద్యార్థులకు పిలుపిచ్చింది.

ప్రస్తుత విద్యావిధానం దేశ అవసరాలకు తగినవిధంగా లేదు. ప్రజాతంత్ర వ్యతిరేకమైనది. నిరంకుశత్వంతో కూడుకొని వుంది అని మహాసభ ఒక తీర్మానంలో పేర్కొంది.

ప్రస్తుత పరీక్ష విధానం బూటకపు లక్షణాలు కలిగి వుంది జ్ఞాపకశక్తిని పరీక్షించే పద్ధతిగా మాత్రమే మారిపోయింది అని ఆ తీర్మానం పేర్కొంది

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ సిఫార్సులపట్ల మహాసభ హర్షం ప్రకటించిందని విద్యార్థి సమాఖ్య నూతన ప్రధాన కార్యదర్శి శ్రీ అజీజ్ పాషా పత్రికలవారికి చెప్పారు

కేంద్రం పర్యవేక్షణలోగల విద్యావిధానం విద్యార్థి సమాజ వ్యతిరేకం కాదు, ప్రజాస్వామ్యం సోషలిజం సెక్యులరిజం అనే జాతీయ లక్ష్యాలు నూతన విద్యా విధానంలో ప్రతిబింబించాలి కేంద్రం సూచించిన సూత్రాల ప్రాతిపదికపై ప్రతి రాష్ట్రం తన విద్యా విధానాన్ని రూపొందించుకోవాలి అని ఆయన అన్నారు

దేశమంతటా యువకులలో పెరుగుతున్న అసంతృప్తిని వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తున్న అభివృద్ధినిరోధకులకు వ్యతిరేకంగా సమైక్య పోరాటాలను జరుపవలసిందిగా ప్రగతిశీల ప్రజాతంత్ర భావాలు గల విద్యార్థులకు మహాసభ విజ్ఞప్తి చేసింది

లక్షయాభై వేల మంది సభ్యులకు ప్రాతినిధ్యం వహించే 832 మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొన్నారు.

ఈజిప్ట్ ఇజ్రాయిల్ ఒప్పందం పైసంతకాలు

టెల్ అవీవ్ జనవరి 18

సూయజ్ శ్రేణివెంట సేనల వేర్పాటుపై ఈజిప్టు ఇజ్రాయిల్ సైనికాధిపతులు నేడు సంతకాలు చేశారు

సూయజ్ కైరో రోడ్‌లో చారిత్రాత్మకమైన 101 కిలోమీటర్ వద్ద లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్ ఘనిగమాసీ, (ఈజిప్టు) లెఫ్టినెంట్ జనరల్ డేవిడ్ ఎలాజార్ (ఇజ్రాయిల్) సంతకాలు చేశారు

అంతకుముందు ఈ బృందం దానికి సంబంధించిన పత్రంపై ఇజ్రాయిల్ ప్రధాని శ్రీమతి గోల్డామీర్ సంతకం చేశారు ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ కూడా ఈ పత్రంపై సంతకం చేస్తారట

సాదత్‌తో చివరిసారిగా చర్చించేందుకు అమెరికా విదేశాంగ మంత్రి కిసింగర్ నేడు జెరూసలెం నుండి అశ్వాన్ బయలుదేరారు

నేడు 11.30 గంటల నుండి కాల్పుల విరమణను ఖచ్చితంగా పాటించాలని రెండు దేశాలు నిర్ణయించినట్లు కైరోలోని ఐరాస ప్రతినిధి చెప్పారు. ఉదయం నుండి ఈజిప్టు కాల్పుల విరమణ జరపనున్నదని ఐరాస దళాల కమాండరుకు తెలియజేయ బడింది దానిని గౌరవిస్తామని ఇజ్రాయిల్ అధిపతి ఐరాస కమాండరుకు చెప్పారు.

సాదత్‌కు అసాద్ అనుమతి

అశ్వాన్, జనవరి 18

సిరియా ఇజ్రాయిల్ సేనల పోరాట విరమణపై అమెరికా విదేశాంగ మంత్రి కిసింగర్‌తో చర్చించేందుకు అధ్యక్షుడు

(మిగతా 3 వ పేజీలో)

గుంటూరులో ప్రదర్శన

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన

గుంటూరు, జనవరి 18

ఈ రోజు ఉదయం 10 గంటలకు మల్లయ్య లింగం భవనం నుండి 800 సైకిళ్ళతో కమ్యూనిస్టు, కార్మిక సంఘాల కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి పిలుపుమేరకు ఈ ప్రదర్శన నిర్వహించబడింది.

భూసంస్కరణలు వెంటనే అమలు జరపాలని, చట్టబద్ధ రేషనింగ్ అమలు జరపాలని ప్రదర్శకులు నినాదాలిచ్చారు.

చీరాలలో

చీరాల, జనవరి 18

చీరాలలో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన నేడు 500 మంది ప్రదర్శన జరిపారు

అంతకుముందు జరిగిన శాఖా కమ్యూనిస్టు సమితి జనరల్‌బాడీకి 800 మంది సభ్యులు సానుభూతిపరులు హాజరయ్యారు

పురవీధులగుండా ప్రదర్శన జరిగిన అనంతరం బహిరంగసభ జరిగింది.

ప్రొద్దుటూరులో బహిరంగసభ

ప్రొద్దుటూరు జనవరి 17

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి పిలుపుమేరకు ప్రొద్దుటూరు పట్టణ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన నిన్న యిక్కడ మున్సిపల్ పార్కులో పెద్ద బహిరంగసభ జరిగింది.

సభకు శ్రీ సి హెచ్ బాలయ్య అధ్యక్షత వహించారు

సభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు బి సుబ్బారెడ్డి గజ్జెల మల్లారెడ్డి కె సుబ్బన్నలు ప్రసంగిస్తూ షట్సూత్ర పథకాన్ని భూసంస్కరణల చట్టాన్ని సత్వరంగా అమలు జరపవలసిందిగా నూతన ప్రభుత్వాన్ని కోరారు.

ధరల పెరుగుదలను, నిరుద్యోగాన్ని అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా వారు కోరారు.

పై డిమాండ్ల అమలుకై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆందోళనను నిర్వహించవలసిందిగా వారు ప్రజలను కోరారు.

బిడ్డల ఉద్యోగాలకై అమరణ నిరశనం

కర్నూలు జనవరి 18

తన ఇద్దరు కొడుకులకూ కూతురికి ఉద్యోగాలు దొరికేందుకు ఒక తండ్రి ఇక్కడి కలెక్టరేట్ వద్ద నిన్నటినుండి ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఆయన పి. కోనయ్య పైన్నుపట్టభద్రులైన పిల్లలకోసం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఉద్యోగాలు దొరకలేదు "ఇతర అత్యవసర సరకుల్లోలాగే ఉద్యోగాల్ని కూడా బ్లాక్‌మార్కెట్లో అమ్ముతున్నారు" అని ఒక కరపత్రంలో ఆయన ఆవేదన వెల్లడించారు

చీరాల కాలేజి విద్యార్థుల సమ్మె

చీరాల, జనవరి 18

స్థానిక వి ఆర్. ఎస్, వై ఆర్ ఎన్ కాలేజిలోని ఆరుగురు విద్యార్థుల సస్పెన్షన్‌కు నిరసనగా విద్యార్థులు నేటినుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

విద్యార్థుల సస్పెన్షన్‌పై ప్రిన్సిపాల్‌తో నేడు జరిపిన చర్చలు విఫలమయ్యాయి మొత్తం కాలేజీలోని 1400 మంది విద్యార్థులకు 25 మంది మాత్రం హాజరయ్యారు.

నిన్న పట్టణ పౌరుల తల్లిదండ్రుల కమిటీ ఏర్పడింది. శ్రీయుతులు ఉపేంద్ర గుప్త, ఎస్. జెండమన్, పి సాంబయ్య, ఆరోగ్యం. ఎస్ నారాయణమూర్తి (కన్వీనర్) కమిటీలో ఉన్నారు.

రోదసి ఉపగ్రహాలలో సహకారం

భారత-సోవియట్‌లమధ్య

న్యూఢిల్లీ, జనవరి 18

రోదసి ఉపగ్రహాలలో సహకారానికి సంబంధించి భారత సోవియట్‌లు వచ్చే మాసంలో ఒక ఒప్పందంపై సంతకాలు చేస్తాయని భావించబడుతూంది.

ముఖ్యగమనిక

శ్రీ పెనుమర్తి వెంకటరామన్న

గారి పెద్దకర్మ లోగడ ప్రకటించిన ప్రకారం 20—1—74 నుండి అనివార్య కారణములవలన 28-1-74 సోమవారమునకు వాయిదా వేయబడినదని బంధుమిత్రులకు ఇందుమూలముగా తెలియపర్చటమైనది

పెనుమర్తి వసంతరాయుడు,
వేల్పూరు

విశాలాంధ్ర

1974 జనవరి 19 శనివారం

విద్యుత్ అవసరాలు

ఆంధ్రప్రదేశ్ యితర అన్ని రంగాలలో వలెనే విద్యుత్ రంగంలోనూ వెనుకబడివుంది. ఉత్పత్తి విషయంలోనేమి, తలసరి వినియోగ ప్రమాణాలు బట్టికాని దేశంలో మనది 13 వ స్థానం. నాల్గవ ప్రణాళిక మొదలు పెట్టేనాటికి సగటు జాతీయ తలసరి వినియోగం 77.88 కిలోవాట్లు కాగా మన రాష్ట్రానికి సంబంధించి అది కేవలం 43 కిలోవాట్లు-జాతీయ సగటులో 55% మాత్రమే-అంటే పారిశ్రామిక, వ్యవసాయాభివృద్ధికి కీలకమైన యీ రంగంలో మన పరిస్థితి ఎంత హీనంగా వుందో వేరే చెప్పనవసరంలేదు.

ఏటేటా విద్యుత్ అవసరాలు అంతకంతకూ పెరుగుతోంటే మన విద్యుత్ ఉత్పత్తి మాత్రం "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్నటుగానే వుంది. 1967-68 నాటికి 336 మెగావాట్లుగావున్న డిమాండ్ 1971-72 నాటికి 640 మెగావాట్లకు పెరిగితే అదే కాలంలో ఉత్పత్తి మాత్రం 634 మెగావాట్లనుంచి 668 మెగావాట్లు-అంటే దాదాపు ఎదుగూ బొదుగూ లేకుండా-వున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఐదవ ప్రణాళికా ముసాయిదాలో యిచ్చిన వివరాలనుబట్టే స్పష్టమవుతుంది.

గ్రామీణ విద్యుత్ పథకాలకు సంబంధించి విద్యుదీకరణ చేయబడిన గ్రామాల, పంపుసెట్ల సంఖ్యలో కొంత పెరుగుదల కల్పించినా సరఫరాలో కొరత, అస్థిరతలవల్ల ఆశించిన ఫలితాలు చేకూరడంలేదు. అలాగే ప్రతి సంవత్సరమూ వేసవికాలం వచ్చేసరికి ఏదో ఒక మోతాదులో కోత తప్పడంలేదు. గత రెండు సంవత్సరాలలో విధించిన మేరకు కాకపోయినా ఈసారికూడా కోత తప్పదని యిప్పటికప్పుడే కొన్ని రకాల పరిశ్రమలకు సంబంధించి వినియోగంపై విధించిన ఆంక్షలను బట్టి తెలుస్తోంది.

కాగా ఎప్పటికప్పుడు ఆపద్ధర్మంగా తీసుకొంటున్న అరకొర చర్యల వల్ల విద్యుత్ కొరత సమస్య తీరేది కాదు. పైగా ఐదవ ప్రణాళికా కాలంలోనూ, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకంగా తలపెట్టిన పారిశ్రామికీకరణవల్ల విద్యుత్ అవసరాలు మరింతగా పెరుగుతాయి. ఐదవ ప్రణాళిక ముసాయిదా ప్రకారం 1978-79 నాటికి విద్యుత్ సరఫరాకై డిమాండ్ 1640 మెగావాట్లుంటుందని అంచనా. ఈ సమస్య యిప్పటికే నిర్మాణంలో వున్న ప్రాజెక్టులను, ఐదవ ప్రణాళికలో చేర్చబడిన కొత్త పథకాలనుపూర్తిచేస్తే కాని పరిష్కారంకాదు. మూడవ ప్రణాళికలో మొదలైన దిగువ సీలేరు, శ్రీశైలం జల విద్యుత్ పథకాలు నిధుల కొరత వల్ల యిప్పటికీ ముగులుగుతూనే వున్నాయి. అలాగే కొత్తగా ప్రారంభించవలసిన విజయవాడ థర్మల్ కేంద్రం, కొత్తగూడెం నాలుగవ దశ, నాగార్జునసాగర్ ద్వారా పంపింగ్ స్కీము, ఎగువ సీలేరు విస్తరణ పథకాలు కూడా అనుకున్నట్లు పూర్తి అయి, కేంద్రం నిర్మింప తలపెట్టిన రామగుండం సూపర్ థర్మల్ కేంద్రంకూడా పూర్తి అయినప్పుడే ఐదవ ప్రణాళికాంతానికి పెరిగే రాష్ట్ర అవసరాలు తీర్చడం సాధ్యమవుతుంది. ఇందుకు తగిన నిధులు సమకూర్చడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించవలసి వుంటుంది.

యుల్. ఐ. సి. తో

ద్వైపాక్షిక చర్చల కొనసాగింపు

న్యూఢిల్లీ, జనవరి 18

ఎల్. ఐ. సి ఉద్యోగుల, మేనేజిమెంటు ప్రతినిధుల మధ్య ద్వైపాక్షిక చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరుగుతున్నాయని ఉద్యోగుల యూనియన్ ప్రతినిధి చెప్పారు.

ఆల్ ఇండియా ఎల్.ఐ.సి. ఎంప్లాయీస్ ఫెడరేషన్, ఆల్ ఇండియా నేషనల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఫెడరేషన్లు తమ డిమాండ్లను చైర్మన్ శ్రీ కె. ఆర్. పూరీ ఎదుట వుంచి, ఆమోదింపజేసుకోవడానికి ఉద్యమించదలచినట్లు [illegible] ప్రతినిధి చెప్పారు. ఆందోళన విరమించవలసిందిగా రెండు ఫెడరేషన్లకు ఎవ్వరూ ఆదేశించలేదని కూడా ఆయన చెప్పారు.

ఎల్. ఐ. సి. అధికారులు ఈ అభిప్రాయంతో ఏకీభవించలేదని, అయితే చైర్మన్ పూరీ మాత్రం మేనేజిమెంటు ఆర్థిక పరిమితులలో [illegible] ఎంతవరకూ సాధ్యమో చూడాలని అంగీకరించారని ఆలిండియా లైఫ్ ఇన్సూరెన్స్ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అన్నారు.

మేనేజిమెంటుయొక్క [illegible] ప్రతినిధులనిద్దరు [illegible] పరిశీలించవలసినట్టు చూస్తున్నారు.

పెరుగుతున్న ధరలను దృష్టిలో వుంచి [illegible] విశదీకరించామని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అన్నారు.

ఎల్. ఐ. సి. అసిస్టెంట్లు మాదిరి స్కేల్సు రు. 190 - 625 (22 ఏండ్లలో) ఉండాలని ఫెడరేషన్లు డిమాండ్ చేస్తున్నాయి. డి.ఎ, జనరల్ ఇన్సూరెన్స్ ఉద్యోగులతో సమానంగా ఉండాలని డిమాండ్ చేస్తున్నాయని చెప్పారు.

[illegible] కనీసం 8 శాతం పెంపుదల అయితే, కనీస స్థాయిలో రు. 20 లు, గరిష్ఠ స్థాయిలో రు. 40 లు ఉండాలి. ఆ తరగతి ఉద్యోగులకు 12 శాతం పెంపుదల - కనీసస్థాయి రు. 12లు, గరిష్ఠ స్థాయి రు. 20 ఉండాలి.

బొంబాయిలో ఘర్షణలు

బొంబాయి, జనవరి 17

సెంట్రల్ బొంబాయి ఓర్లిలో రెండు గ్రూపులమధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించుకోలేక రెండుసార్లు పరస్పరం కలబడటంతో పోలీసులు నేడు బాష్పవాయు ప్రయోగించారు.

ఈ ఎన్నికల సందర్భంగా నిన్నరాత్రి, దళిత పాంథర్ సమర్థకుల విభేదాలకారణంగా ఈ ఘర్షణ జరిగింది.

దళిత్ పాంథర్ ఎన్నికలను బహిష్కరించింది.

దొంగనోట్ల ముఠా పట్టివేత

[illegible], జనవరి 18

శ్రీయుతులు [illegible] రామిరెడ్డి [illegible] వందరూపాయల కట్టలు [illegible] పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. [illegible] శ్రీ [illegible] దర్యాప్తు జరుపుతున్నారు. (వి. సి.)

ముఖ్యమంత్రుల సమావేశం

తమిళనాడు గవర్నర్ సూచన

మద్రాసు, జనవరి 17

నూనెసంక్షోభం, విద్యుత్తుకోతలు విధించిన [illegible] ఫలితంగా తలెత్తిన యీనాటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆర్థిక విధానాలను పునర్వ్యవస్థీకరించే విషయాన్ని పరిశీలించడానికి ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేయాలని తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా సూచించారు.

తమిళనాడు శాసనసభ [illegible] సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా సూచించారు.

[illegible] ముఖ్యంగా పారిశ్రామిక ఉత్పత్తి దెబ్బతిన్నదని, ఈ స్తంభనను నివారించడానికి [illegible] అనుసరించాలని ఆయన కోరారు.

నూనె సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ [illegible] 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి [illegible] ఆమోదించాలని కోరారు. [illegible] కేంద్రం యింతవరకు [illegible].

[illegible] మున్న 9 కొత్త పథకాలకు [illegible] తెలిపారు.

[illegible] పథకాన్ని ఆమోదించాలని ఆయన అభ్యర్థించారు.

ఆరవ ఆర్థిక కమిషన్ సిఫారసు [illegible] అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఐదవ ప్రణాళికా కాలంలో విద్యుత్ ఉత్పత్తి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రు. 326 కోట్లు ఖర్చుపెట్టనుందని శ్రీ షా తెలిపారు.

భారత ప్రతిపాదనపై పాక్ పరిశీలన

ఇస్లామాబాద్, జనవరి 18

ఉభయ దేశాల మధ్య రవాణా, వాణిజ్య, కమ్యూనికేషన్ సంబంధాల పునరుద్ధరణకు భారత ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను తమ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి నేడిక్కడ వెల్లడించారు.

ఈ విషయమై భారత ప్రభుత్వానికి త్వరలోనే సమాధానమివ్వగలమని కూడా తెలిపారు.

ఉభయదేశాలమధ్య పౌరసంబంధాల పునరుద్ధరణకు [illegible] పాక్ ప్రభుత్వ ఆమోదం [illegible] అన్నారు.

[illegible] చర్చలు జరగడం అసాధ్యమని ఆయన స్పష్టంగా చెప్పారు.

తిరస్కృతి

బంగ్లాదేశ్ నుంచి పాకిస్తాన్ రాదలచుకున్న బిహారీలకు పాక్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడంలేదని గత శుక్రవారం భారతదేశం చేసిన విమర్శను పాక్ త్రోసిపుచ్చింది.

తమ ప్రభుత్వం బంగ్లాదేశ్ నుంచి లక్ష 10 వేల మందిని రప్పించుకోడానికి నిర్ణయించిందని, మొదట 40 వేల మందిని మాత్రమే పరిశీలించుకోడానికి నిర్ణయించిందని విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పారు.

మహారాష్ట్రలో ప్రజా ఉద్యమం

ఆరు ట్రేడ్ యూనియన్ల నిర్ణయం

బొంబాయి, జనవరి 17

ఒక్కొక్కరికి నెలకు 14 కిలోల ఆహార ధాన్యాలు సరఫరా చేయాలనీ, అత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలనీ, అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలనీ డిమాండ్ చేస్తూ కౌన్సిల్ హాలును ఈనెల 31న ఘెరావ్ చేయాలని ఆరు ట్రేడ్ యూనియన్లు నేడు నిర్ణయించాయి.

ఈనెల 31 న మహారాష్ట్ర శాసన సభ బడ్జెటు సమావేశం కౌన్సిల్ హాలులో ప్రారంభం అవుతుంది.

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు నిర్ణయించారు.

ఈ సమావేశానికి ఎ. ఐ. టి. యు. సి., సి. ఐ. టి. యు., హెచ్. ఎం. ఎస్., హెచ్/యు.ఎస్. భారతీయ మజ్దూర్ సంఘ్, సర్వశ్రామిక సంఘ్ ప్రతినిధులు హాజరయ్యారు.

ఫిబ్రవరి 1 నుండి 7 వరకు రాష్ట్ర మంత్రులను, కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులను, శాసనసభ్యులను ఘెరావ్ చేయాలని కూడా నిర్ణయించారు.

వీరు ఏర్పాటుచేసే [illegible] ప్రదర్శనలు జరుగుతాయి. [illegible] రద్దుచేయబడతాయి.

విశాలాక్షికి అకాడమీ బహుమతి

హైదరాబాద్, జనవరి 18

1973 లో మహిళలు రచించిన [illegible] లో ఉత్తమమైనదిగా "తెలుగు [illegible] ప్రోత్సాహక" ఎన్నిక చేయబడింది.

ఈ కథ రాసిన కుమారి గిడుగు విశాలాక్షికి రు. 1000 బహుమతిని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ యిచ్చింది.

ప్రతి తాలూకా కేంద్రంలో డిగ్రీ కాలేజీ: వరంగల్ జిల్లా యువజన విద్యార్థి సమాఖ్యల డిమాండ్

వరంగల్, జనవరి 17

ప్రతి తాలూకా కేంద్రంలో డిగ్రీ కాలేజీని ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, వరంగల్ జిల్లా యువజన, విద్యార్థి సమాఖ్యల మహాసభలు తీర్మానించాయి.

వరంగల్ యువజన సమాఖ్య తృతీయ, విద్యార్థి ఫెడరేషన్ ద్వితీయ మహాసభలు [illegible] వరంగల్ లో జరిగాయి. [illegible] అధ్యక్షతన జరిగింది.

[illegible] యువజనులు, విద్యార్థి సమస్యల [illegible] వివరించారు.

శ్రీయుతులు ఆర్. మల్లారెడ్డి, కె. మల్లారెడ్డి, ఎం. రామస్వామి అధ్యక్షవర్గంగా, శ్రీయుతులు ఎం. కాళిదాసు, టి. వెంకట్రాములు [illegible] వ్యవహరించారు. శ్రీ [illegible].

రాష్ట్ర యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ [illegible] మహాసభలను ప్రారంభించారు. [illegible] యువజనులు, విద్యార్థులు [illegible] ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా నలుమూలల నుండి 470 మంది ప్రతినిధులు, 20 మంది పరిశీలకులు హాజరైన ఈ మహాసభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యార్ వెంకట్రామయ్య, జిల్లా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. [illegible], రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ అజీజ్ పాషా, వరంగల్ [illegible] యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. రాజనారాయణ, [illegible] సమితి కార్యదర్శి శ్రీ వై. రామారావు సందేశం ఇచ్చారు.

ఆహ్వాన సంఘ జిల్లా యువజన, విద్యార్థి సమాఖ్యల ప్రధాన కార్యదర్శులు శ్రీ ఎం. కాళిదాసు, శ్రీ టి. వెంకట్రాములు ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదికలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

అనంతరం జిల్లా యువజన సమాఖ్యకు 31 మందితో సమితిని, 15 మందితో కార్యవర్గాన్ని, జిల్లా విద్యార్థి ఫెడరేషన్‌కు 25 మందితో సమితిని, 11 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులుగా, శ్రీ కంది మల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ పి. మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వల్లపురెడ్డి, సహాయ కార్యదర్శిగా శ్రీ టి. వెంకట్రాములు, శ్రీ బి. వీరభద్రయ్య ఎన్నికయ్యారు.

జిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులుగా శ్రీ టి. శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎం. రామస్వామి శ్రీ ఎం. బి. చౌహాన్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ టి. వెంకట్రాములు, సహాయ కార్యదర్శులుగా శ్రీ బి. కరుణాకర్, పి. వీరాస్వామి, కోశాధికారిగా శ్రీ పి. ఇంద్రారెడ్డి ఎన్నికయ్యారు.

తక్షణమే లోయర్ మానేరు ప్రాజెక్టు చేపట్టాలని, రు. 100 కోట్లతో భారీ పరిశ్రమను నిర్మించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం ద్వారా [illegible] ఆదుకోవాలని, [illegible] కాకతీయ విశ్వవిద్యాలయాన్ని తక్షణమే స్థాపించాలని, ఆర్. యం. ఇ. యస్. నాడు ప్రారంభించ తలపెట్టిన ఐ. ఎస్. సి. [illegible] ప్రభుత్వం వెంటనే అనుమతించాలని, 18 సంవత్సరాలకే ఓటింగ్ హక్కు యివ్వాలని, [illegible] రద్దు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేయబడ్డాయి.

వరంగల్ స్టేషన్ వద్ద ఓవర్ బ్రిడ్జి తక్షణమే నిర్మించాలని, శివనగర్ కు అప్రోచ్ రోడ్డువేయాలని రైల్వే అధికారులను మరో తీర్మానంతో కోరారు.

[illegible] కూడా ఈ మహాసభ కోరింది. పెద్ద ముప్పారం గ్రామంలో యువజన సమాఖ్య కార్యకర్తలను నక్సలైట్ పేరుతో అరెస్టు చేయటాన్ని ఖండిస్తూ వెంటనే వారిని విడుదల చేయాలని మహాసభ డిమాండ్ చేసింది.

రాత్రి 8 గంటలకు శివనగర్‌లో శ్రీ కంది మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు అజీజ్ పాషా, ఎస్. వెంకట్రామయ్య, ఎం. కాళిదాసు, టి. వెంకట్రాములు ప్రసంగించారు.

అనంతరం జరిగిన యువ సాంస్కృతిక దళం వారిచే బృందగానం, సమ్మయ్యచే (నర్సంపేట) 'పిట్టలదొర' వరంగల్ ప్రజానాట్యమండలి వారిచే "[illegible]" నాటకం తదితర సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. [illegible] పాడారు.

వరంగల్ పట్టణ యువజన, విద్యార్థి సమాఖ్యల మహాసభ

వరంగల్ పట్టణ యువజన విద్యార్థి సమాఖ్యల మహాసభ ఈనెల 8 న శ్రీయుతులు ఎ. రాజమౌళి వి. వీరాస్వామి అధ్యక్షతన జరిగింది.

పట్టణ యువజన సమాఖ్యకు 18 మందితో, విద్యార్థి ఫెడరేషన్ కు 21 మందితో కౌన్సిల్‌లను ఎన్నుకున్నారు.

యువజన సమాఖ్య అధ్యక్షులుగా శ్రీ రాజమౌళి, ఉపాధ్యక్షులుగా శ్రీ యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వెంకట్రామయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ [illegible], కోశాధికారిగా శ్రీ [illegible] ఎన్నికయ్యారు.

విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులుగా శ్రీ ఎం. రామస్వామి, ఉపాధ్యక్షులుగా శ్రీ బి. కరుణాకర, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యం. బి. చౌహాన్, సహాయ కార్యదర్శిగా శ్రీ బి. సత్యనారాయణ, కోశాధికారిగా శ్రీ వి. చౌహాన్ ఎన్నుకోబడ్డారు. ఈ మహాసభకు 300 మంది ప్రతినిధులు హాజరైనారు.

పార్లమెంటు ముందు ప్రదర్శన

యువజన మహాసభ నిర్ణయం

కొచ్చిన్, జనవరి 18

18 సంవత్సరాలకే ఓటింగ్ హక్కు కల్పించాలనే డిమాండ్‌పై ఢిల్లీలో జాతీయ సదస్సును నిర్వహించాలని, వచ్చేనెలలో పార్లమెంటు ముందు ప్రదర్శన జరపాలని అఖిలభారత యువజన సమాఖ్య నేడు నిర్ణయించింది.

ఇక్కడ జరుగుతున్న యువజనసమాఖ్య 6 వ మహాసభ పై మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 1976 లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ముందుగానే ఈ డిమాండ్‌ను సాధించాలనే కృతనిశ్చయంతో విద్యార్థి యువజన సమాఖ్యలు వున్నాయని ఆ తీర్మానం తెలిపింది. ఈ డిమాండ్‌ను దాదాపు అన్ని రాజకీయ పార్టీలు సమర్థించాయని ఆ తీర్మానం పేర్కొంది.

ధరల పెరుగుదల నిరుద్యోగ సమస్య [illegible] తీవ్ర పరిణామాలు ఏర్పడతాయని మహాసభ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

పాడి పశువుల కొనుగోలుకై బరోడా బ్యాంకి రుణసాయం

శ్రీ బత్తిన సుబ్బారావుచే చెక్కుల పంపిణీ

రాజమండ్రి, జనవరి 17

ఇక్కడికి 6 మైళ్ళ దూరంలోని వేమగిరి గ్రామంలో సహకార మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు 64 మంది వ్యక్తులకు లక్షరూపాయల చెక్కులు బహూకరించారు. ఈ సందర్భంగా జరిగిన ఉత్సవానికి రాజమండ్రి సమీపంలో బొమ్మూరువద్ద నెలకొల్పబడిన హార్లిక్స్ ఫ్యాక్టరీ మేనేజరు శ్రీ వి. ఆర్. వెదేకర్ అధ్యక్షత వహించారు.

హార్లిక్స్ ఫ్యాక్టరీకి పాలు సరఫరాచేసేందుకై బరోడా బ్యాంకు వారికి పాడి పశువుల కొనుగోలు నిమిత్తం ఋణ సహాయం అందచేసింది.

రాజమండ్రి, కొత్తపేట తాలూకాలలో 600 మంది పాల ఉత్పత్తిదారులకు బరోడా బ్యాంకు యిదేవిధంగా ఋణాలు యిచ్చింది.

ఈ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం అయినప్పటికీ ఫ్యాక్టరీకి సరఫరా చేసే పాలు [illegible] లభించే పాలతో సమానంగా [illegible] వెదేకర్ అన్నారు. హార్లిక్స్ ఉత్పత్తికి గోధుమ సప్లై ఎంతగానో అవసరమని, అందుచేత తమకు గోధుమ కోటా ఎక్కువగా యిప్పించేందుకై సహాయపడవలసిందిగా ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు.

బలహీన వర్గాలకు ఋణ సహాయం యిచ్చి సహాయపడినందుకు బరోడా బ్యాంకి మేనేజిమెంటును, ఫ్యాక్టరీ మేనేజిమెంటును మంత్రి అభినందించారు.

బీహార్ విద్యుత్ ఉద్యోగుల సమ్మె నిషేధం

పాట్నా, జనవరి 17

బీహార్ విద్యుత్ బోర్డు ఉద్యోగులు 35 వేలమంది రేపటినుండి ప్రారంభించదలచిన సమ్మెను కేంద్ర ప్రభుత్వం దేశరక్షణ నిబంధనలక్రింద నేడు నిషేధించింది.

రాష్ట్ర విద్యుత్‌బోర్డు ఛైర్మన్ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ, బీహార్ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం పై చర్య తీసుకున్నదని అన్నారు.

1973 నాటి ఒప్పందాన్ని అమలు చేయాలని, వృత్తిపన్నును రద్దుచేయాలని, తదితర డిమాండ్లతో విద్యుత్ ఉద్యోగులు సమ్మె చేయాలని నిర్ణయించారు.

ఆఫ్రికా అభివృద్ధికి అరబ్ బ్యాంకి

రోమ్, జనవరి 17

ఆఫ్రికా దేశాల పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడే అరబ్ దేశాలు బ్యాంకి ఏర్పాటుచేయ తలపెట్టాయని [illegible] ఆర్థికమంత్రి ఇస్మాయిల్ మహవగ్ నేడిక్కడ ప్రకటించినట్లు అన్సా వార్తాసంస్థ వెల్లడించింది.

రాగల కొద్ది వారాలలోనే అరబ్ నిధులు ఆఫ్రికా దేశాల పారిశ్రామికాభివృద్ధికి అందుతాయని ఆయన రోమ్‌లో వెల్లడించారు.

బీకే ఉపహార్ పథకం

హైదరాబాద్, జనవరి 18

హైదరాబాద్‌లో [illegible] "బీకే" బ్రాండ్ బీడీల [illegible] ప్రయత్నిస్తున్నారు.

బీకే ఉపహార్ (ఉచిత బహుమతి) పథకం ప్రకారం ప్రతి [illegible] క్యాష్ కూపన్ వున్న కవరు ఉంటుంది.

దాని విలువ రు. 3 నుండి రు. 10 వేల వరకూ ఉంటుంది. అయితే ఇది లాటరీ పద్ధతికాదు. డ్రా ఉండదు. [illegible] కొన్ని వేలమందికి ప్రైజు వచ్చింది. చాలా మందికి రు. 100 నుండి రు. 5000 వరకూ బహుమతి వచ్చింది. రాష్ట్రంలో [illegible] పెద్ద బహుమతి రు. 5000 [illegible] వచ్చింది.

ఒప్పందం

(1 వ పేజీ తరువాయి)

సాదత్‌కు సిరియా అధ్యక్షుడు అసాద్ అధికారం ఇచ్చారని ఈజిప్టు ప్రతినిధి నేడిక్కడ ప్రకటించారు.

ప్రస్తుత ఒప్పందంలో గోలన్ పర్వత శ్రేణిలో పోరాట విరమణ ప్రస్తావనలేదు.

సిరియా అసాద్‌తో సాదత్ ఫోనులో మాట్లాడారు. రెండు దేశాలూ తమ విధానాలను పూర్తిగా సమన్వయం చేసుకుంటున్నాయని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

నిక్సన్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 17

సైన్యాల ఉపసంహరణపై ఈజిప్టు-ఇజ్రాయిల్‌లు ఒప్పందం కుదుర్చుకొన్నాయని నేడిక్కడ అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ప్రకటించారు.

ఈ సమస్యపై నిక్సన్ వైట్ హౌస్‌లో చేసిన ప్రకటనను టెలివిజన్, రేడియోలు ప్రసారం చేశాయి. నిక్సన్ తన ప్రకటనలో ఒప్పందం వివరాలు వెల్లడించలేదు.

జెనీవా శాంతిసభ నిర్ణయానికి అనుగుణంగా అమెరికా సాయంతో ఉభయ దేశాలు అంగీకారానికి వచ్చాయని నిక్సన్ అన్నారు.

ఈజిప్టు అధ్యక్షులు అన్వర్ సాదత్, ఇజ్రాయిల్ ప్రధాని గోల్డామేయర్‌లు ఒప్పందం కుదుర్చుకోవడంలో ఎంతో నిర్మాణాత్మక వైఖరి అవలంబించారని నిక్సన్ వారిని అభినందించారు.

ఈ ఒప్పందాన్ని ఆయన అత్యంత ప్రాముఖ్యమైన చర్యగా అభివర్ణించారు.

అయితే భవిష్యత్తులో జరగనున్న సంప్రదింపులు మరింత క్లిష్టతరంగా వుండవచ్చునని నిక్సన్ అన్నారు.

ఇజ్రాయిల్ ఉపప్రధాని ప్రకటన

జెరూసలేమ్, జనవరి 17

ఒప్పందంలో పొందుపరచబడిన రహస్య అంశాలను తమ పార్లమెంటు ఆమోదానికి నివేదించడం జరుగుతుందని, పార్లమెంటు ఆమోదించేంతవరకు ఒప్పందం అమలులోకి రాదని ఇజ్రాయిల్ ఉపప్రధాని ఇగల్ అలాన్ నేడిక్కడ ప్రకటించారు.

ఒప్పందంలో లిఖితపూర్వక భాగానికి తోడుగా సంభాషణల సారాంశాన్నికూడా క్రోడీకరించడం జరిగిందని ఈ సంభాషణలను అమెరికా ప్రతినిధులు విన్నారని ఆయన అన్నారు.

ఈజిప్టు గనక ఈ ఒప్పందాన్ని భగ్నం చేయాలనుకుంటే తత్ఫలితంగా జరిగే రాజకీయ పరిణామాలకు తనే బాధ్యత వహించవలసి వస్తుందని ఆయన చెప్పుతున్నారు.

తమ దేశం అభివృద్ధిపట్ల, సమస్యల పరిష్కృతిపట్ల అన్వర్ సాదత్ ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు. కాబట్టి ఈజిప్టు ఒప్పందాన్ని భగ్నం చేయబోదని తాను ఆశిస్తున్నానని ఇజ్రాయిల్ ఉప ప్రధాని అన్నారు.

ఒప్పందంలో [illegible] దేశంపట్ల పక్షపాత వైఖరి చూపలేదని, ఇది సమతూకస్థితిలో వున్న ఒప్పందమని ఆయన అన్నారు.

ఒప్పందం మేరకు ఉభయ పక్ష సైన్యాలను ఉపసంహరింప చేయటమేకాక ఆకస్మిక దాడులు జరక్కుండా వుండడానికి [illegible] ఆయుధ సంపత్తిని తగ్గించడం కూడా జరుగుతుందని తెలిపారు.

అభిజ్ఞవర్గాల కథనం

అస్వాన్, జనవరి 17

నేడు జరిగిన ఒప్పందం మేరకు ఇజ్రాయిల్ దళాలు సూయజ్ కాలువ తూర్పుగట్టు నుంచి 32 కిలోమీటర్ల మేరకు వెనక్కు తగ్గుతాయని నేటి రాత్రి యిక్కడ అభిజ్ఞవర్గాలు వెల్లడించాయి. అనంతరం ఉభయ దళాల మధ్యవున్న స్థావరాలు ఐరాస శాంతి దళాల వశం చేస్తారు.

టాస్ ప్రకటన

మాస్కో, జనవరి 18

ఈజిప్టు ఇజ్రాయిల్‌లు చేసుకున్న ఒప్పందం హర్షనీయమని గతరాత్రి టాస్ ప్రకటించింది.

బ్రిటన్ అభినందన

ఒప్పందం కుదుర్చుకున్నందుకు ఈజిప్టు ఇజ్రాయిల్ ప్రభుత్వాలను గత రాత్రి బ్రిటిష్ ప్రభుత్వం అభినందించింది.

బ్రిటిష్ విదేశాంగ శాఖ లండన్‌లో పై మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది.

ఈజిప్టు ఉపప్రధాని వివరణ

కైరో, జనవరి 17

సైనిక ఉపసంహరణపై ఈజిప్టు - ఇజ్రాయిల్‌లు చేసుకున్న ఒప్పందం కేవలం సైనిక పరమైనదే అని, అది రాజకీయ ఒప్పందం ఎంతమాత్రం కాదని ఈజిప్టు ఉపప్రధాని మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ నేటిరాత్రి కైరో రేడియోలో ప్రసంగిస్తూ వివరించారు.

సిరియారంగంలోకూడా సైన్యాల ఉపసంహరణపట్ల తమ ప్రభుత్వం ఆసక్తి కనబరుస్తున్నదని తెలిపారు. ఈ ఒప్పందం ఈజిప్టు సాధించిన విజయం అన్నారు.

ఈ ఒప్పందం మేరకు ఈజిప్టు దళాలు సూయజ్‌కాలువ ప్రాంతంలో ఇప్పుడు ఉన్న ప్రాంతాల్లోనే కొనసాగుతాయని టాంజుగ్ వార్తా సంస్థ తెలుపుతున్నది.

ఇది ఇలా ఉండగా సూయజ్ ప్రాంతంలోని తమ దళాలను మిత్లా, గిడ్డీ కనుమలదాకా ఉపసంహరించుకుంటాయని ఇజ్రాయిల్ ఉప ప్రధాని గతరాత్రి వెల్లడించారు.

టిటో భారత్ పర్యటన

జనవరి 24 నుండి

బెల్‌గ్రేడ్, జనవరి 18

జనవరి 24 నుండి 29 వరకు యుగోస్లావియా అధ్యక్షులు టిటో భారత దేశంలో పర్యటిస్తారని సోవియట్ వార్తా సంస్థ టాస్ నేడు ప్రకటించింది.

యుగోస్లావియా విదేశాంగ శాఖ రాయబార ప్రతినిధి ఈ విషయాన్ని ప్రకటించారని టాస్ తెలిపింది.

చలిగాడ్పుల మృతుల సంఖ్య 85 కు పెరుగుదల

యు. పి. లో

లక్నో, జనవరి 17

బరేల్లీ జిల్లాలో నలుగురు, ప్రతాప్‌ఘర్ జిల్లాలో ఒక్కరు - మొత్తం 5 మంది ఇటీవల చలిగాడ్పులవల్ల చనిపోయారు.

దీనితో నవంబర్, డిసెంబరు మాసాలలో చలిగాడ్పులవల్ల చనిపోయినవారి సంఖ్య 85 కు పెరిగింది.

ఉత్తర బొంబాయిలో కాల్పులు

బొంబాయి, జనవరి 18

ఉత్తర బొంబాయిలోని ఒర్లిలో గుంపును చెదరగొట్టడానికి పోలీసులు నేడు ఉదయం కాల్పులు జరిపారు.

ఫలితంగా ఒక మహిళ, 18 సంవత్సరాల యువకుడు గాయపడ్డారు.

దుండగులు పోలీసు వ్యాను పై [illegible] లాఠీలతో దాడిచేశారని పోలీసుల కథనం.

ఈ ప్రాంతంలో శివసేన, దళిత్‌పాంథర్ల మధ్య తరచుగా ఘర్షణలు జరుగుతున్నాయి.

దొంగ నిల్వల వెలికితీత కార్యక్రమం

ముఖ్యమంత్రి రే ప్రకటన

కలకత్తా, జనవరి 17

బియ్యం సేకరణ లక్ష్యం 6 లక్షల టన్నులను సాధించడానికిగాను రాష్ట్రవ్యాప్తంగా దొంగనిల్వల వెలికితీత కార్యక్రమం ప్రారంభమవుతుందని బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర రే నేటి రాత్రి ప్రకటించారు.

ఢిల్లీ నుంచి తిరిగివచ్చిన తర్వాత శ్రీ రే మంత్రివర్గ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి బియ్యం సేకరణను సమీక్షించారు.

భారత - అమెరికా సంబంధాలు

అమెరికా రాయబారి ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 17

భారత్ - అమెరికా సంబంధాల్లో వాణిజ్య సంబంధాలతోపాటు అభివృద్ధి వుంటుందన్న విశ్వాసాన్ని అమెరికా రాయబారి డేనియల్ మొయినిహాన్ వ్యక్తపరిచారు.

"భారత్-అమెరికా సంబంధాలు [illegible] వ్యవహారాల మండలిలో ప్రసంగిస్తూ, పెట్టుబడికి సంబంధించి ఉభయులూ తర్కించే రోజు రావచ్చు" అని ఆయన అన్నారు.

సబ్బుల బ్లాక్ మార్కెట్

టాటా కంపెనీ ఏజెంటు అపసవ్యపు విధానాలు

కర్నూలు, జనవరి 18

కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డ టాటా కంపెనీ ఏజెంటు ఒక గ్రోసు బారీ సబ్బులు తీసుకున్న వారికి మాత్రమే రెండు డజన్ల హమామ్ సబ్బులు యిస్తున్నారు. ఈ పరిస్థితిని ఆసరా తీసుకొని 90 పైసలకు అమ్మవలసిన సబ్బును వ్యాపారులు రు. 1 10 లకు అమ్ముతున్నారు.

పంచదార కిలో రు. 4-50!

పిఠాపురం, జనవరి 18

పిఠాపురంలో [illegible] చక్కెర సరఫరా కోటా సకాలంలో విడుదలకానందువల్ల దానిని ఆసరా చేసుకొని వ్యాపారులు పంచదార కిలో రు. 4-50 కు పెంచి అమ్మటం పరిపాటి అయిపోయింది.

పండుగలు వెళ్ళిన వారంరోజుల తర్వాత డీలర్లు కోటా తెస్తున్నారు. [illegible] పంచదార కార్డులను [illegible] మళ్ళీ సమయం వచ్చినపుడు హెచ్చుధరకు పంచదార అమ్మటం జరుగుతున్నది. కోటా సకాలంలో డీలర్లు ఎందుకు తేవటంలేదని శ్రద్ధతో అధికారులు [illegible] చేయటంలేదు.

డాక్టర్ హత్య

పిఠాపురం, జనవరి 18

దేవీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టరుగా వున్న ఒక యువకుని ఈనెల 11 న కత్తితో పొడిచారు. అతనిని రాజమండ్రి ఆసుపత్రిలో చేర్చిన అనంతరం చనిపోయాడు.

డాక్టరుకు ఒకస్త్రీతో అక్రమ సంబంధం వున్నదని, అందువల్ల హత్య జరిగినట్లు భావించబడుతున్నది. నిందితుని దేవీపట్నం పోలీసులు అరెస్టుచేసి దర్యాప్తు చేస్తున్నారు. (వి. సి.)

లోకోమెన్‌పై కేసుల పరిశీలనకు ఉపసంఘం

కార్మిక ప్రతినిధి నియామకం

న్యూఢిల్లీ, జనవరి 18

లోకోరన్నింగ్ స్టాఫ్ ఒప్పందం పరిష్కారానికి ఏర్పాటుచేసిన కమిటీయొక్క సబ్ కమిటీకి లోకోమెన్ తరఫున శ్రీ పి. కె. దాయిదాసు ప్రతినిధిగా స్టాఫ్ అసోసియేషన్ నియమించింది. డిసెంబరు 28 న యీ ఉపసంఘం ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ పి. కె. దాయిదాసు [illegible] ప్రతినిధిగా [illegible] వున్నారు.

ఈ సబ్ కమిటీలో రైల్వే ప్రతినిధిగా రైల్వేబోర్డు ఎడిషనల్ డైరెక్టర్ శ్రీ [illegible] ఉంటారు. ఈ సబ్ కమిటీకి [illegible] చీఫ్ లేబర్ కమిషనర్ శ్రీ ఆర్. ఎ. టి. డి. మెల్లో వ్యవహరిస్తారు.

1973 మే లో జరిగిన లోకోమెన్ ఆందోళనలో పెట్టబడిన కేసులను ఈ సబ్ కమిటీ పరిశీలిస్తుంది.

కాంగ్రెస్ నాయకుల హత్యాయత్న కుట్ర

బొంబాయిలో ముఠా నాయకునితోసహా ఐదుగురి అరెస్టు: ఆయుధాల స్వాధీనం

బొంబాయి, జనవరి 17

కాంగ్రెస్ అగ్రనాయకులను హత్యచేయటానికి కొందరు యువకులు పన్నిన కుట్రను బొంబాయి పోలీసులు వమ్ము చేశారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది.

ఈ సందర్భంగా ముఠా నాయకునితో సహా 5 గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠాకు సంబంధంగల మరో 6 గురి కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిందితులను ఇటీవల ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. వీరు ప్రస్తుతం పోలీస్ కస్టడీలో వున్నారు.

పార్లమెంట్ భవనంలోకి బాంబులువిసిరి కాంగ్రెస్ నాయకులను ఒకేసారి తుదముట్టించాలని ఈ ముఠా కుట్రపన్నినట్లు తెలిసింది. బొంబాయి పోలీసులు ఈ కుట్రను ముందుగానే పసిగట్టి చురుకుగా వ్యవహరించి ఒక "పెద్ద విపత్తు"ను భగ్నం చేశారు.

కన్హయలాల్ అనే మాజీ సైనికోద్యోగి ఈ ముఠా [illegible] ప్రధాన పాత్ర వహించాడు. అవిధేయత కారణంగా సైన్యం నుంచి బహిష్కరించబడిన ఇతను పార్లమెంటు భవనాన్ని, దాని పరిసరాలను పరిశీలించి [illegible] అయ్యాడు.

పోలీసులకు ఇచ్చిన వాఙ్మూలంలో తన కుట్రను గురించి ఇతను పూర్తిగా వెల్లడించాడు. బొంబాయికి చెందిన ఇతను ఏదో వ్యాపారం చేసుకుంటున్నట్లు తెలిసింది.

బాంబులు, రివాల్వర్ల స్వాధీనం

ఈ ముఠానుండి [illegible] బాంబులను, 6 పేలని బాంబులను, పలు రివాల్వర్లు, తూటాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాలోని ఒక వ్యక్తి [illegible] ఫ్యాక్టరీని పోలీసులు కనుగొన్నారు. రివాల్వర్లు గుజరాత్‌లోని సౌరాష్ట్ర నుండి వచ్చిన ఆర్డర్ మేరకు తయారుచేయబడ్డాయి.

కుట్రను గురించి ఒప్పుకోలు

ముఠా నాయకుడైన కన్హయలాల్ (36) పోలీసులకిచ్చిన వాఙ్మూలంలో, తాను తన సహచరులు దారిద్ర్యంతో విసిగి వేసారి ప్రస్తుత పరిస్థితికి బాధ్యులైన నాయకులను అంతం చేసి, వారి స్థానంలో నూతన నాయకత్వాన్ని ఏర్పాటు చేయదలచినట్లు చెప్పాడు. గత సంవత్సరం [illegible] బొంబాయి సరిహద్దులలో గల మందిర్‌లో ఒక [illegible] అంటించటం మాని 'ఈ పరిస్థితులను మార్చటానికి ఏదో ఒకటి చేయాలనే నిర్ణయాని'కి వచ్చినట్లు చెప్పాడు.

కన్హయలాల్‌ను ఈ ప్రయత్నం నుండి విరమింప చేయటానికి విఫలయత్నం చేసిన ఆయన స్నేహితుడు ఒకరు అందించిన సమాచారంపై పోలీసులు ఈ ముఠా కోసం గాలింపు ప్రారంభించారు. మొదట ఒక చెత్తకుండీలో దొరికిన ఒక [illegible] పేలి ముగ్గురు పిల్లలు గాయపడటంతో ఈ కుట్రకు సంబంధించిన మరో ఆధారం పోలీసులకు లభించింది. [illegible] పిల్లలు ఆడుకొనుచుండగా పేలాయి.

ఇది యిలా వుండగా [illegible] నుంచి కన్హయలాల్‌కు వచ్చిన ఒక లేఖను కూడా పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. కన్హయలాల్ అంతకు ముందు కోరిన ఆట బొమ్మల ప్రసక్తి ఆ లేఖలో వుండటంతో పోలీసుల అనుమానాలు మరింతగా బలపడ్డాయి.

బొంబాయి పోలీస్ ఉన్నతాధికారులు [illegible] ఈ కేసును అడిషనల్ పోలీసు కమిషనర్‌కు అప్పగించారు. ఆయన ఆధ్వర్యంలోనే ఈ దర్యాప్తు జరిగింది.

జనవరి 20 తేదీన జూట్ కార్మికసంఘాల సంయుక్తసమావేశం హైదరాబాద్‌లో

విజయవాడ, జనవరి 17

ఇంతకుముందు జనవరి 22 తేదీన హైదరాబాద్‌లో జరుగుతుందని ప్రకటించిన జూట్ కార్మిక సంఘాల సంయుక్త సమావేశం జనవరి 20 తేదీకి మార్చి జరిపించ కార్యదర్శులు శ్రీ సినుమంత్ర వాసుదేవ రావు (ఎ. ఐ. టి. యు. సి.), ఎ. ఐ. టి. యు. సి. కార్యదర్శి శ్రీ మారెళ్ళ నరసింహారావు ఒక సంయుక్త ప్రకటనలో తెలియచేశారు.

ఆ ప్రకటనలో ఇలా వుంది:

పశ్చిమ బెంగాల్, యు. పి. బీహార్, మధ్యప్రదేశ్‌లలో జూట్ కార్మికులు జనవరి 14 తేదీనుండి సమ్మె కొనసాగిస్తున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్‌లోని జూట్ కార్మికులు తమ కర్తవ్యాన్ని నిర్ణయించుకొనుటకు ఇంతకు పూర్వం జనవరి 22న హైదరాబాద్‌లో జరుపదలచిన జూట్ కార్మికసంఘాల సంయుక్త సమావేశాన్ని ముందుగా జనవరి 20 తేదీన జరపటం అవసరమని భావిస్తున్నాం.

అందుచేత సమావేశం తేదీల్లో చేసిన మార్పును గమనించి ఇదే ఆహ్వానంగా భావించి జూట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న అన్ని కార్మికసంఘాల ప్రతినిధులు 20 వ తేదీ సాయంత్రం 4 గంటలకు న్యూ యం ఎల్ ఏ హాస్టల్ (నెం. 15)లో జరిగే సమావేశంలో పాల్గొనాల్సిందిగా ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

సి.పి.డబ్ల్యుడి, మద్రాసు

క్రాఫ్ ప్రోగ్రామ్ VI .యస్. హెచ్ క్రింద విశాఖపట్నంలో 10 వే టన్నుల కెపాసిటీ గల ఆహార ధాన్యాల గిడ్డంగులు, ఆఫీసు బ్లాకు, రెండు ఫ్లాట్లు గల క్వార్టర్సు, లావెటరీ బ్లాకు, ఐసోలేషన్ షెడ్ మరియు సెంట్రీ బాక్స్-కం-స్విచ్ రూమ్ నిర్మాణానికిగాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఫుడ్ స్టోరేజ్ డివిజన్, సి. పి. డబ్ల్యు డి, మద్రాసు-6 వారు 24.1.74 వరకు సీలు వేసిన టెండర్లను ఆహ్వానిస్తున్నారు. టెండరు ఫారములు అసిస్టెంటు ఇంజనీరు, ఫుడ్ స్టోరేజ్ సబ్-డివిజన్, సి. పి. డబ్ల్యుడి, రాజమండ్రి (ఎ. పి.) వారినుండి కూడా పొందవచ్చు. అంచనా వ్యయం రు. 94 283. టెండరు ఫారమ్ ఖరీదు రు 6 + అమ్మకం పన్ను. వీటి 24.1.74 వరకు పొందవచ్చు. వివరములకు 9.1.74 మరియు 13.1.74న ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడండి.

Davp 635 (1048) 73

గుజరాత్‌లో రెండు పట్టణాల్లో పోలీసు కాల్పులు

అహ్మదాబాద్, జనవరి 17

సురేంద్రనగర్ జిల్లా ఒటి పట్టణంలో నిన్న రాత్రి ప్రభుత్వ ఆహార ధాన్యాల గోదాములను లూటీ చేస్తున్న ప్రజా సమూహంపై పోలీసులు కాల్పులు జరిపారు.

ఈ కాల్పుల వలన ఎవరూ గాయపడలేదని ఇక్కడికి అందిన ప్రాథమిక వార్తలు తెలుపుతున్నాయి.

ప్రజలు [illegible] ఆహారధాన్యాలు దోచుకొన్నారు.

ఈ సందర్భంలో పోలీసులు 8 మంది వ్యక్తుల్ని అరెస్టు చేశారు.

ఈ రోజు అహ్మదాబాద్ జిల్లా ధోల్కా పట్టణంలో ప్రభుత్వ గోదాములను లూటీ చేస్తున్న గుంపుపైన పోలీసులు ముందు బాష్పవాయువు ప్రయోగించారు. ఆ తరువాత కాల్పులు జరిపారు.

సురేంద్రనగర్ జిల్లా లింబ్డీలో ప్రజా సమూహం రు. 20 వేల విలువచేసే ఆహార ధాన్యాలను దోచుకొన్నట్లు మరొక వార్త ద్వారా తెలుస్తున్నది.

అధిక ధరలకు వ్యతిరేకంగా విద్యార్థుల ఆందోళన వలన నగరంలో పాఠశాలలు, కళాశాలలు మూసివేశారు.

సమ్మె చేస్తున్న విద్యార్థులు గుజరాత్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు మెమొరాండం ఇవ్వడానికై వెళ్ళినప్పుడు జరిగిన తొక్కిసలాటలో ఆఫీసులోని ఫర్నిచర్, టెలిఫోన్లు ధ్వంసమైపోయాయి.

విద్యార్థులు దురుసుగా ప్రవర్తించారని కిటికీ అద్దాలు పగలగొట్టారని, ఆ సందర్భంలో ఒక గాజు పెంకు తనకు తగిలి గాయపడటం జరిగిందని వైస్ ఛాన్సలర్ శ్రీ ఈశ్వరభాయ్ పటేల్ తెలియజేశారు.

కేంద్ర రిజర్వు పోలీసులకై విజ్ఞప్తి

అధిక ధరల వ్యతిరేక ఆందోళన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో దౌర్జన్య చర్యలకు దారి తీసిన ఫలితంగా గుజరాత్ ప్రభుత్వం శాంతి భద్రతల రక్షణకై కేంద్ర రిజర్వు పోలీసులకై విజ్ఞప్తి చేసింది.

అహ్మదాబాద్, బరోడా, రాజ్‌కోట్, వల్సాడ్, సూరత్, భావనగర్, జునాఘడ్, ధన్‌ధుక, జామ్‌నగర్ జిల్లాల్లో కొన్నిచోట్లకు ఇప్పటికే సరిహద్దు భద్రతా దళాలను పిలవడం జరిగింది.

కర్ఫ్యూ ఎత్తివేత

సాధారణ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా గత 7 రోజులుగా నగరంలో అమలులో వున్న కర్ఫ్యూను నేడు పూర్తిగా ఎత్తివేయటం జరిగిందని పోలీసు వర్గాలు నేడు తెలిపాయి.

ఒప్పందాల అమలులో సోవియట్ కృషి

సోవియట్ పరిశ్రమలమంత్రి గోల్డిన్ ప్రసంగం

బొంబాయి, జనవరి 17

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్ పర్యటన సందర్భంగా ఏంతకాలం జరిగిన అనేక ఒప్పందాల అమలుకు సోవియట్ యూనియన్ అప్పుడే ఎంతో చేసిందని సోవియట్ భారీ పరిశ్రమల మంత్రి నికోలాయ్ గోల్డిన్ నేడిక్కడ చెప్పారు.

భారత్ సోవియట్ సాంస్కృతిక సంఘ బొంబాయి శాఖ ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఆయన ప్రసంగించారు.

భారతదేశ బొగ్గు పరిశ్రమను అభివృద్ధి చేసే విషయంలో సహాయం చేయడానికి వీలుగా సోవియట్ బొగ్గు గనుల మంత్రి యిటీవల భారత్‌లో పర్యటించి వెళ్ళారని ఆయన చెప్పారు.

ఆసియాలోకెల్లా పెద్దదైన బొకారో ఉక్కు కర్మాగారానికి రాంచీలోనూ, భారత దేశంలోని యితర ప్రాంతాలలోని కర్మాగారాలు యంత్రాలను సరఫరా చేయడం, భిలాయ్ ఉక్కు కర్మాగారానికి ప్రధానంగా సోవియట్ నుండి యంత్రాలు దిగుమతి కావడం చూస్తే తన కెంతో సంతోషంగా వున్నదని ఆయన అన్నారు.

విస్తరణ తరువాత యీ రెండు కర్మాగారాలు కలసి 1 83 కోట్ల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేస్తాయనీ యీ మొత్తం 1940 లో మొత్తం సోవియట్ యూనియన్ చేసిన ఉత్పత్తికి సమంగా వుంటుందని గోల్డిన్ చెప్పారు.

చటోపాధ్యాయతో కెనడా ప్రతినిధి వర్గం చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 17

కెనడాకు భారత ఎగుమతులను పెంచేందుకుగల అవకాశాలపై ప్రస్తుతం మన దేశంలో పర్యటిస్తున్న కెనడా పార్లమెంటరీ ప్రతినిధివర్గం వాణిజ్యశాఖమంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయతో నేడు చర్చలు జరిపింది.

చర్చల సందర్భంగా ఉభయ పక్షాలు భారత వాణిజ్యం ఆర్థిక విధానాలు తదితరాలపై అభిప్రాయాలను పరస్పరం మార్పిడి చేసుకున్నాయి.

శ్రీ సత్యనారాయణ రాజీనామా

రాజమండ్రి, జనవరి 1[illegible]

రాజమండ్రి పేపరుమిల్స్ ఐ ఎన్ టి యు సి కి చెందిన పేపరుమిల్లు పనివారల సంఘాధ్యక్షుడు శ్రీ మేడూరి సత్యనారాయణ తమ అధ్యక్షపదవికి రాజీనామా యిచ్చారు.

తమ యూనియన్ కమిటీ యిటీవల బోనస్ విషయంలో మార్క్సిస్టుపార్టీతో కలిసి కొనసాగించిన ధోరణికి నిరసనగా యీ రాజీనామా యిచ్చారని తెలిసింది.

గృహ నిర్మాణ కార్మిక కార్యాచరణ సమితి

బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జాతీయ ఫెడరేషన్ పనివారల సంఘం (గిల్ వర్కర్స్) యూనియన్ల ప్రతినిధులతో గృహనిర్మాణ కార్మిక కార్యాచరణ సమితిని ఏర్పాటు చేశారు.

దీనికి అధ్యక్షుడు శ్రీ ద్వారపూడి ప్రకాశరావు, ఉపాధ్యక్షుడు శ్రీ కొల్లి యాగారావు, కార్యదర్శి శ్రీ బొమ్ము పాపారావు, సహాయ కార్యదర్శి శ్రీ కోట సూర్యారావు, కోశాధికారి శ్రీ చీకట్ల కృష్ణ మరో 9 మంది కమిటీకి ఎన్నికయ్యారు.

ఈ కమిటీ ఆధ్వర్యాన మేస్త్రీలకు రు 7, పనివారికి రు. 6.50, పురుషులకు రు. 3.75, స్త్రీలకు రు 3 లు యివ్వాలని ఈ కమిటీ ప్రకటించింది.

ఆటల పోటీలు

18 వార్డు యువజన సేవాసంఘం ఆధ్వర్యాన సంక్రాంతి సందర్భంగా తెలుగులు పోటీలు జరిగాయి.

పోటీలలో నెగ్గినవారికి బహుమతులు ఇచ్చారు.

హెలికాప్టరకై చైనా, అమెరికాసంస్థ చర్చలు

న్యూయార్క్, జనవరి 17

పౌర, సైనికావసరాలకు వినియోగించే అమెరికా హెలికాప్టర్ల కొనుగోలుకు చైనా, అమెరికా ప్రైవేటు సంస్థమధ్య చర్చలు సాగుతున్నాయి.

చైనాకు హెలికాప్టర్లు అమ్మేందుకు యునైటెడ్ ఎయిర్ క్రాఫ్ట్ కార్పొరేషన్‌కు అమెరికా ప్రభుత్వం అనుమతి యిచ్చిందని అధికార వర్గాలు ధృవీకరించాయి. ఈ హెలికాప్టర్ ఎస్.61 లో పైలట్లతోపాటు30మంది ఒక్కసారిగా ప్రయాణించవచ్చు. అమెరికా కొన్ని పశ్చిమ దేశాలు వీటిని సైనికావసరాలకు వాడుతున్నాయి.

పది బోయింగ్ 707 విమానాలు, ఇతరమూ, [illegible] అమెరికా నుండి కొనేందుకు చైనా ఇప్పటికే ఒప్పందం చేసుకుంది. వీటి విలువ 4 కోట్ల డాలర్లు.

పశ్చిమేతర దేశానికి హెలికాప్టర్ల అమ్మకం ఇదే ప్రథమమని కార్పొరేషన్ ప్రతినిధి చెప్పారు.

సర్పవరంలో ఆటల పోటీలు ముగింపు

సర్పవరం, జనవరి 18

తూ గో జిల్లా సర్పవరం నట కళాకారు ఆధ్వర్యాన ఈ నెల 13, 14, 15 తేదీలలో యువజన సమాఖ్య ఆధ్వర్యాన ఆటల పోటీలు, పాటల పోటీలు వ్యాస రచన పోటీలు జయప్రదంగా ముగిశాయి.

బహుమతి ప్రదాత న్యాయనిర్ణేతగా వ్యవహరించిన శ్రీ పై. యస్. కాలేజి తెలుగు లెక్చరర్ శ్రీ వంకమామిడివారాయ ఎంతమంది యువకులు దేశాభివృద్ధికి దీక్షతో కృషి చేయాలని అన్నారు.

"యువ సేనం నక్షత్రం" గుర్తుగల పతాకాల అలంకరణతో యువజన సమాఖ్య నిర్వహించిన ఈ ఆటల పోటీలు ఎందర్నో ఆకర్షించాయి. (పి. వి.)

వరంగల్ ఐరన్ మర్చంట్సు సంఘం

వరంగల్, జనవరి 16

1973-74 సంవత్సరానికి వరంగల్ ఐరన్ అండ్ హార్డువేర్ మర్చంట్సు అసోసియేషన్‌కు అధ్యక్షులుగా శ్రీ రామా రాజ మల్లయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ మండల రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ రామా రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శిగా శ్రీ చిలువూరి గోవిందరావు కోశాధికారిగా శ్రీ పులుమాటి శ్రీహరి ఆడిటర్‌గా శ్రీ చీనా యాదగిరి సభ్యులుగా మరో ఎనిమిది మంది ఎన్నికయ్యారు.

వినుకొండ పాత బస్సుస్టాండువద్ద బంకుల తొలగింపు

కమ్యూనిస్టుపార్టీ, ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఖండన

వినుకొండ, జనవరి 18

గుంటూరుజిల్లా వినుకొండలో పాత బస్ స్టాండువద్ద అనేక సంవత్సరాలుగా నిరుపేదలకు జీవనాధారంగా వున్న బీడీబంకులు, ఎర్ర దుకాణాలు, టీస్టాల్సు, మంగలి షాపుల వగైరాలను కలెక్టరు ఉత్తర్వు అంటూ రెవిన్యూ హైవేస్ వారు యీ నెల 17 ఉదయం 10 గంటలకు తమ సిబ్బందితో వచ్చి పీకివేస్తున్నారు.

దీని ఫలితంగా మరో జీవనాధారంలేని సుమారు 100మందికిపైగా కుటుంబాలు తల్లడిల్లి పోతున్నాయి.

ఆర్. టి. సి. డిపోకు, రైల్వేస్టేషన్‌కు, వినియోగదారులకు మార్గమైనందున ఆ కొట్లు వున్నందున [illegible]. పండుగగా వుండే ఆ ప్రాంతం ఆ కొట్లు పడగొట్టడంతో శ్మశానవాటికగా తయారైంది.

ఆ నిరుపేద కుటుంబాలు పొయ్యికూడా రాజేయ్యలేని దారుణ పరిస్థితి కల్పించారు.

ఇక్కడున్న యూరోపియన్ సిమెట్రీ స్థలంలో కొంత కొందరు వ్యక్తులు కాజేసేందుకై ఏర్పాట్లు చేసుకొని దానికి ముందు భాగాన యీ కొట్లున్నందున యీ పని చేయించుకున్నట్లు తెలుస్తోంది.

ఈచర్యను పట్టణ కమ్యూనిస్టు సమితి, పంచాయతీ వర్కర్సు యూనియన్, రిక్షా వర్కర్సు యూనియన్, ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ఒక ప్రకటనలో ఖండించాయి.

రెండు నియోజక వర్గాలనుండి శ్రీమతి శతపథి పోటీ?

న్యూఢిల్లీ, జనవరి 17

కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఒరిస్సాలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల జాబితాను నేడు ఎంపిక చేసింది. ఒరిస్సా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి నందిని శతపథి రెండు నియోజక వర్గాల్లో పోటీ చేయుటకు అనుమతిచ్చినట్లుగా తెలుస్తుంది.

ఆమె డెన్‌కనాల్, దూర్కెలా నియోజక వర్గాలనుండి పోటీచేసే అవకాశం వుంది. మాజీ పి యస్ పి నాయకులు శ్రీ ద్వివేది కాంగ్రెస్ అభ్యర్థిగా ఏదో ఒకనియోజకవర్గం పోటీ చేయవచ్చును.

కేంద్ర ఎన్నికల కమిటీ పరిశీలన జరిపిన జాబితాలోలేనిమిగతాసీట్లకు అభ్యర్థులఎంపిక చేసేఅధికారాన్ని శ్రీమతినందినీశతపథికి అప్పగించబడింది. ఈ విషయమై ఎ ఐ సి సి పరిశీలకుడు శ్రీ వి. ఎన్. గాడ్గిల్, పెట్రోలియం రసాయనాల శాఖమంత్రి శ్రీ దేవ్ కాంత్ బారువా, ఒరిస్సా పార్లమెంటు సభ్యులు, నాయకులతోను చర్చించి నిర్ణయం చేయాల్సివుంది.

ప్రస్తుతం శాసనసభ్యులుగావున్నవారు 7 గురు గెలిచే అవకాశం అంతగా కల్పించనందున, ఇతర కారణాలవలన సీట్లు కేటాయించబడలేదని ఆమె తెలిపారు.

అసమ్మతి వర్గీయుల విషయమై ప్రశ్నించగా "వారు అసమ్మతి వర్గీయులని అనుకొను నిజమైన అభిప్రాయ భేదాలుండవచ్చు, అయితే అందరూ ఎన్నికల్లో ఒకే వ్యక్తిగా పోరాడి తీరుతారు" అని ఆమె అన్నారు.

ఎయిర్‌లైన్స్ ఛార్జీలు 25 శాతం పెంపు

ఫిబ్రవరి 1వ తేదీ నుండి

న్యూఢిల్లీ, జనవరి 17

ఇండియన్ ఎయిర్ లైన్స్ ప్రయాణీకుల ఛార్జీలను ఫిబ్రవరి 1వ తేదీ నుండి 25 శాతం పెంచుతున్నట్లు అధికారయుతంగా తెలియవచ్చింది.

ఛార్జీలను వెంటనే పెంచటానికి ప్రభుత్వం ఎయిర్ లైన్స్‌కు అనుమతి యిచ్చింది. అయితే పరిపాలనా సంబంధమైన కొన్ని దిక్కుల దృష్ట్యా ఫిబ్రవరి 1 వ తేదీనుండి ఛార్జీలను పెంచాలని ఎయిర్ లైన్స్ నిర్ణయించింది. ఇంధనం ధరలు పెరిగిన దృష్ట్యా ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తున్నది.

ప్రకటన

బొమ్మారెడ్డి వెంకటరామిరెడ్డి కుమారుడు లక్ష్మీనరసింహారెడ్డి మైనరు తల్లి సీతామహాలక్ష్మి అయి యున్నది. సదరు లక్ష్మీనరసింహారెడ్డికి భూములకు వాటాలు పంచ కొని యున్నది గాని కొంత మంది ఒక్క లేనివారు సదరు లక్ష్మీనరసింహారెడ్డి ఆస్తిని భిన్నము చేయవలయునని, తల్లి యొక్క వ్రాతని సంతకములు లోగిల చేయించి యున్నను యిక ముందు చేసినను చెల్లనేరవు కనుక యీ పత్రిక ముఖముగా వెల్లడి చేయడమైనది.

ఇట్లు,
బొమ్మారెడ్డి సీతామహాలక్ష్మి,
కందేరు, విజయవాడ తాలూకా.



Edison

ఎలక్ట్రికల్ అప్లయెన్సెస్ [illegible] పని చేయునవి.

Ready For Sale ! *Rush Your Order Today !!*

SOVIET NOVELS SERIES

FAMOUS NOVELS OF SOVIET WRITERS

			Page	Price
1	Mother	-Maxim Gorky	450	2-75
2	Resurrection	-Tolstoy		6-00
3	The Idiot (in two Parts) Each Part	-Fydor Dostoyevsky		5-50
4	How the Steel was Tempered (in two Parts) Each Part	-Nikolai Ostrovsky		4-00
5	No Ordinary Summer (in two Parts) Each Part	-Konistantin Fedin		6-00
6	Ordeal (in two Parts) Each Part	-Alexei Tolstoy		7-00
7	Virgin Soil Upturned (in two parts) Part I Part II	-Mikhail Shalakhov		3-80 4-00
8	The Road to Life (in three parts) Each Part	-Makarenko		1-65
9	The Fishermen's Son	-Vilis Lacis	631	3-00
10	Two Captains	-Neniamin Kaverin	670	4-95
11	The Conflagration	-Konstantin Fedin	566	4-00
12	The Hot Snow	-Yuri Bondrev	525	4-25
13	Girls	-Boris Bedny	268	2-30
14	The Forty First	-Boris Lavrenvov	190	2-05
15	Sequel to a Legend (From the Diary of a Young Man)	-Anatoly Kuznetsov	300	0-85
16	Early Joys	-Konstantin Fedin	518	3-20
17	Volokolamsk Highway	-Alexander Bek	372	2-40
18	The Dawn of Colchis	-Konstantin Lord Kipanidze	[illegible]	3-00
19	Siberia	-Georgi Markov	446	3-80
20	Amur Saga	-Nikolai Zadornov	581	4-60
21	Restless Youth	-Fyodor Gladkov	265	1-70
22	The Last Shots	-Yuri Bondarev	305	1-45
23	A Village Detective	-Vil Lipatov	417	3-00
24	Achta	-Alexy Tolstoy	275	1-70
25	Sannikoy Land	-Vladimir Obruchev	371	2-40
26	Notes from a Dead House	-Dostoyevsky	340	3-00
27	Stout Hearts	Dmitry Medvedev	234	2-00
28	Into the storm	-Danil Granin	340	4-10
29	The Russian Forest	-Leonid Leonov	720	10-70

Available with All leading Book-Sellers: *For further particulars please contact*

VISALAANDHRA PUBLISHING HOUSE, Eluru Road, VIJAYAWADA-2.
VISALAANDHRA BOOKHOUSE, Sultan Bazar, HYDERABAD.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 3

Applications are invited for undermentioned posts. Age as on 1-1-1974 must be within the prescribed age limits but is relaxable for government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from erstwhile East Pakistan, repatriates from Burma and Sri Lanka and for persons who migrated from East African countries of Kenya, Uganda and United Republic of Tanzania. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Dholpur House, Shah Jahan Road, New Delhi-110011. Requests for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23×10 cms., indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from erstwhile East Pakistan who migrated on or after 1-1-1964 but before 25-3-1971 and to repatriates from Burma and Sri Lanka who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 18th February, 1974 (4th March, 1974 for applicants from abroad and for those in the Andaman & Nicobar Islands and Lakshadweep). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 10 and 15 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11 and 14 temporary but likely to continue indefinitely. Posts at S. Nos 1 and 12 temporary but likely to continue.

One post at S. No. 6 and two posts at S. No. 14 reserved for Scheduled Castes candidates. Two posts at S. No 14 reserved for Scheduled Tribes candidates. Post at S. No. 3 reserved for Scheduled Castes candidates, who alone need apply. Post at S. No. 13 reserved for Scheduled Tribes candidates who alone need apply.

1. **One Chief Engineer (Rice Mills), Ministry of Agriculture,** Pay Rs. 2000 fixed. Age limit 50 years. Qualifications essential (i) Degree in Mechanical or Electrical or Civil or Chemical or Agricultural Engineering of a recognised university or equivalent (ii) About 15 years' experience in the engineering aspects of foodgrains storage or processing, of which at least five years should be in the work directly connected with rice process engineering (including post-graduate studies or research or training in rice process engineering in an institution of repute for a period of not less than one year)

2. **One Deputy Chief Scientific Officer, Directorate of Aeronautics, Research & Development Organisation, Ministry of Defence.** Pay Rs. 1300—60—1600—100—1800. Age preferably below 55 years. Qualifications essential (i) M Tech, degree in Tele-Communication Engineering/Electrical Engineering (Light Current) with specialisation in Electronics or equivalent (ii) About eight years' experience in research and development of avionics equipment. (iii) Should have administrative experience of at least three years in a responsible capacity in connection with scientific research and development.

3. *One Associate Professor in Mechanical Engineering, Punjab Engineering College, Chandigarh.* Pay Rs 800—50—1300/50—1600. Age limit 45 years. Qualifications essential (i) Doctorate in Mechanical Engineering of a recognised university or equivalent with specialisation in Rotodynamic Machines (Turbines, Pumps, Compressors, etc.) or allied subjects. (ii) At least three years' teaching experience of degree classes. OR (i) Master's degree in Mechanical Engineering of a recognised university or equivalent with specialisation in Rotodynamic Machines (Turbines, Pumps, Compressors, etc) or allied subjects (ii) At least five years' teaching research, practical or design experience including at least three years' teaching experience of degree classes.

4. **One Assistant Professor in Mechanical Engineering, College of Engineering, Goa, Department of Education, Government of Goa, Daman & Diu.** Pay Rs 700—50—1250. Age limit 40 years. Qualifications essential: Master's degree in Mechanical Engineering of a recognised university or equivalent with at least three years' teaching and/or practical experience Or Bachelor's degree in Mechanical Engineering with a minimum of 50% marks obtained at one and the same sitting of a recognised university or equivalent with at least five years teaching and/or practical experience

5. **One Assistant Professor in Electrical Engineering, College of Engineering, Goa, Department of Education, Government of Goa Daman & Diu.** Pay Rs. 700—50—1250. Age limit 40 years. Qualifications essential: Master's degree in Electrical Engineering of a recognised university or equivalent with at least three years' teaching and/or practical experience Or Bachelor's degree in Electrical Engineering with a minimum of 50% marks obtained at one and the same sitting of a recognised university or equivalent with at least five years' teaching and/or practical experience

6. **Two Executive Engineers (Mechanical), General Reserve Engineer Force, Border Roads Development Board, Ministry of Shipping & Transport.** Pay Rs. 700—40—1100—50/2—1250. Age limit 35 years. Not relaxable for Government servants. Qualifications essential (i) Degree in Mechanical/Automobile Engineering of a recognised university or equivalent. (ii) About six years' experience as Mechanical Engineer in Class I and Class II posts or posts carrying equivalent responsibilities, out of which four years should be as Assistant Executive Engineer or in posts carrying equivalent responsibilities.

7. **One Assistant Professor in Civil Engineering, College of Engineering, Goa, Farmagudi, Government of Goa, Daman & Diu.** Pay Rs 700—50—1250. Age limit 40 years. Qualifications essential Master's degree in Civil Engineering of a recognised university or equivalent with at least three years' teaching and/or practical experience Or Degree in Civil Engineering with a minimum of 50% marks obtained at one and the same sitting of a recognised university or equivalent with at least five years' teaching or practical experience.

8. **One Senior Scientific Officer, Grade II, Aeronautical Development Establishment, Bangalore, Research & Development Organisation, Ministry of Defence.** Pay Rs 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) At least second class degree in Mechanical Engineering of a recognised university or equivalent (ii) About two years' experience in the dynamic response studies of mechanical systems through analogue simulation

9. **One Junior Scientific Officer, Aeronautical Development Establishment, Bangalore, Research & Development Organisation, Ministry of Defence.** Pay Rs 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age preferably below 30 years. Qualifications essential: At least second class degree in Telecommunication/Electrical Communication Engineering or Electrical Engineering with specialisation in Electronics of a recognised university or equivalent.

10. **One Senior Scientific Officer, Grade I (Physiologist), Air Headquarters, Research & Development Organisation, Ministry of Defence.** Pay Rs 700—50—1250. Age preferably below 40 years. Qualifications essential (i) At least second class Master's degree in Physiology of a recognised university or equivalent. (ii) Four years' experience in human engineering/research/design and development.

11. **One Senior Scientific Officer, Grade II, Defence Metallurgical Research Laboratory, Hyderabad, Ministry of Defence.** Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) At least second class Master's degree of a recognised university or equivalent in Physics. (ii) About two years' experience in X-Ray crystallography

12. **One Senior Technical Assistant (Manure), Ministry of Agriculture (Department of Agriculture).** Pay Rs 325—15—475—EB—20—575. Age limit 35 years. Qualifications essential (i) Degree in Agriculture with Agricultural Chemistry or Agronomy as a principal subject, or Degree in Chemistry, Biochemistry, Microbiology or equivalent of a recognised university (ii) Post-graduate training in Agricultural Chemistry or Agronomy or Microbiology or Biochemistry (iii) Experience in compost work

13. **One Assistant Librarian (Kannada), National Library, Calcutta, Department of Culture.** Pay Rs 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age limit 35 years. Qualifications essential (i) Master's degree in Kannada of a recognised university or equivalent (ii) Degree or Diploma in Librarianship of a recognised university/institution (iii) About five years' experience in a responsible capacity in a library of standing

14. **Eighteen Medical Officers, Mana Group of Transit Centres, Mana Camp, Ministry of Labour & Rehabilitation, Department of Rehabilitation.** Pay Rs. 325—25—500—30—590—EB—30—830—35—900 plus non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150 p m. Age limit 30 years. Qualifications essential (i) A recognised medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of educational qualifications included in Part II of the Third Schedule should fulfil the conditions stipulated in Section 13(3) of the Indian Medical Council Act, 1956. (ii) Completion of compulsory rotating internship.

15. **One Press Officer, Delhi Administration, Delhi.** Pay Rs 350—25—500—30—590—30—680. Age limit 35 years. Qualifications essential (i) Degree of a recognised university or equivalent with proficiency in Hindi and Urdu (ii) At least three years' experience in journalism in newspaper/news agency and/or publicity/public relation work under Government or any organisation of standing

GEOLOGISTS' EXAMINATION 1974

The Union Public Service Commission will hold a competitive examination commencing on 6th August, 1974 for recruitment to temporary vacancies in the posts of Geologist (Junior) Class I, and Assistant Geologist, Class II, in Geological Survey of India. *Age limits* Candidates must have been born not earlier than 2nd January, 1944 and not later than 1st January 1953. Upper age limit relaxable in favour of Scheduled Castes, Scheduled Tribes and certain other categories including certain categories of Government servants. *Qualifications* M Sc degree in Geology or Applied Geology or Diploma of Associateship in Applied Geoloy of the Indian School of Mines Dhanbad. Full particulars and application forms obtainable from Union Public Service Commission, Dholpur House, Shahjahan Road New Delhi 110011 by remitting Re 1 by money order or on cash payment at counter in Commission's office. Candidates must state clearly on money order coupons "Geologists Examination, 1974", and also give their names and full postal addresses in block letters. Postal orders or cheques or currency notes not acceptable in lieu of money orders. Completed applications *must* reach Union Public Service Commission by 18th March 1974 (2nd April, 1974 for candidates residing abroad and in the Andman & Nicobar Islands and in Lakshadweep)

davp 560 (43)

"క్యూరింగ్‌లో బొగ్గు, వంటచెరకు పొదుపుచెయ్యండి

దినదినానికి బారన్ వుల్ల, బొగ్గు లభ్యం కాని పరిస్థితులలోనికి మనం అడుగిడుతున్నాం. అందువలన ఈ విలువైన సంపదలను గరిష్ట ప్రమాణంలో ఉత్పత్తికి వినియోగించి, వృథా కాకుండా కాపాడటానికి ప్రయత్నించాలి. ఈ లభ్యం కాని పరిస్థితులకు తోడు ధరలు కూడా హెచ్చవటం కారణమున ఆదా చేసిన ప్రతి కిలోగ్రాం వంట చెరకు క్యూరింగ్ ఖర్చులను తగ్గిస్తుంది.

బొగ్గు లేక వంట చెరకు ఖర్చు తగ్గించే విధానం

మీ బారన్ పొగాకు క్యూరింగ్‌లో ఈ క్రింది సలహాలు పాటించిన చాలా వరకు బొగ్గు లేక బారన్ వృథా ఆదా చెయ్యవచ్చును.

1. వంట చెరకు ఆదా చేసేటి ముఖ్యాంశములలో "గాలి దూరని బారన్" ప్రథమ స్థానం వహిస్తున్నది. బారన్ పై కప్పులోను, పక్కగోడలలోను, గాలిపోయే అవకాశం ఉండరాదు. కిటికీలు, తలుపులు ఖాళీలు లేకుండా గట్టిగా పట్టి ఉండవలెను.

2. బారన్ కప్పుపై (ముఖ్యంగా టిన్ రేకు కప్పు అయితే) వెదురు, లేక తాటి దావలు వేసి బారన్‌లోని వేడి బయటకు పోకుండా కాపాడుట వలన వంట చెరకును ఆదా చెయ్యవచ్చును.

3. బారన్ పొయ్యి బాగుచేసి సిద్ధంగా ఉంచుకోవాలి. బాగా దెబ్బతిన్న, కాలిపోయిన, నిప్పు చక్రంలోని ఇనుపకడ్డీలను మార్చి, పొయ్యి తలుపులు సరిగా మూసి-తెరుచుకునేలా ఉంచుకోవాలి.

4. పొయ్యి తలుపులోనున్న కవాటం మంటను అదుపులో ఉంచును. కాబట్టి ఇది సరిగా పనిచేయునట్లు చూసుకోవాలి. ఈ విధంగా వంట చెరకును ఆదా చెయ్యవచ్చును.

5. బారన్‌లో బారన్ పైపులు సరిగా అమర్చటం ఎంతో ముఖ్యం. అలా కాని ఎడల వేడి సరిగా బారన్‌లో వ్యాపించక దీర్ఘమైన క్యూరింగ్‌కు దారితీసి ఎంతో వంట చెరకును వృథా చేస్తుంది.

6. బారన్‌లో పైపులను ఎత్తు పల్లములలో అమర్చుటయే పొగ గొట్టము ద్వారా వేడి పోవటానికి సంబంధించిన అనేక కారణములలో ఒక కారణమై యుంటున్నది.

7. బారన్ బానాలలో ఎక్కువ కర్రలను లోడ్ చెయ్యకండి దీని వలన కూడా క్యూరింగ్‌లో చాలా వంట చెరకు వృథా అవుతుంది.

8. పొగమొక్క క్రింది భాగములోని హెచ్చుగా పండిన ఆకులను, చివరి భాగములోని ఆకు పచ్చని ఆకులను క్యూరు చెయ్యటానికి ప్రయత్నించి అనవసరంగా వంట చెరకును వృథా చెయ్యకండి.

9. బారన్ లోడ్ చేసినప్పుడు బానాలపై కర్రలను సరిసమాన దూరంలో పేర్చండి. ఈ విధంగా పేర్చుట వలన (లోడ్ చెయ్యటం) క్యూరింగ్ త్వరగా చెయ్యవచ్చును.

10. రంగు నిలబెట్టునప్పుడు ఆకు ఆరబెట్టునప్పుడు గాలి జోరుగా వీచిన యెడల క్రింది కిటికీల వద్ద వెదురు తావకట్టటం గాని, గాలి వీచు దిక్కులోనున్న కిటికీలను హెచ్చుగా తెరవకుండా కొద్దిగానే తెరచి ఉంచటం గాని చేయవలెను.

11. గాలి దుమారం సందర్భంలో రకరకాల వాయువులు కలసి చల్లని గాలి బారన్‌లోనికి ప్రవేశించే అవకాశం కలదు. అటువంటి సమయంలో గాలి వీచే దిక్కునున్న మీది కిటికీపై ఒక గోనెపట్టా వేసి చల్లని గాలి బారన్‌లోనికి ప్రవేశించకుండా కాపాడవచ్చును.

12. ఆకు, కాడ బారన్‌లో ఆరబెట్టు సమయమున చాలా హెచ్చు వంట చెరకు ఉపయోగిస్తాం. ఈ సమయంలో బారన్‌లోని వాయు ప్రసారాన్ని తగ్గించటానికి చాలా అవకాశాలున్నాయి. ఈ సందర్భంలో కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థవారు బారన్ క్యూరింగ్‌పై సిఫారసు చేసిన కరపత్రాన్ని చదవండి.

13. క్యూరింగ్ పరిశీలించటానికి పలుమార్లు తలుపులు తెరవకండి. వీలునప్పుడు, పరిశీలన కోసం ఏర్పాటుచేసిన కిటికీలను వినియోగించండి.

14. బారన్ పైపులను తరచుగా శుభ్రము చేయుచుండవలెను. పరిశుభ్రముగా లేని పైపుల వలన బారన్‌లోనికి వేడి సరిసమానముగా వ్యాపించకపోవచ్చు.

15. శ్రద్ధగా పరిశీలించి కాడ ఆరిన తక్షణం బారన్ ఆపి వేయాలి.

16. వర్తకుని వద్ద బొగ్గు కొనుగోలు చేస్తున్నప్పుడు మీకు యివ్వబడిన బరువుకు సరియైన తూకం లభించినదో లేదో నిర్ధారణ చేసుకోండి.

17. బొగ్గు ఖరీదు చేసినప్పుడు ఇందులో చాలా పొడి, ధూళి కలసి వుంటాయి. అరంగుళం చిల్లులున్న జల్లెడ ద్వారా ఈ బొగ్గును జల్లించి, మిగిలిపోయిన బొగ్గు పొడిని, ధూళిని ఆవు పేడతో దిమ్మలుగా తయారు చెయ్యండి. అదే విధంగా బారన్ పొయ్యిలో పూర్తిగా కాలని బొగ్గు ముక్కలను కూడా దిమ్మలుగా తయారు చేయవచ్చును. ఆకు రంగువచ్చు స్థితిలో ఈ దిమ్మలు చాలా ఉపయోగానికి వస్తాయి.

18. రంగువచ్చు స్థితిలో ఉపయోగించటానికి పెద్ద సైజు బొగ్గు పనికివచ్చును. కానీ బొగ్గును ఆదా చేయదలుచుకొంటే ఆకు, కాడ ఆరబెట్టు సమయంలో మధ్యరకం బొగ్గును వినియోగించాలి.

19. రంగువచ్చు స్థితిలో హెచ్చు బొగ్గును పొయ్యిలో ఉపయోగించటం ద్వారా బొగ్గు వృథా అవుతుంది.

20. ఒకసారి మీరు వంటచెరకునుగాని, ఉపయోగిస్తే, క్రమము తరచుగా వేయకండి. పొడవాటి దుంగలను ఉపయోగించి పొయ్యి తలుపులు తెరచి ఉంచటం వలన వంటచెరకు వృథా అవుతుంది.

21. మీకు వంట చెరకు అందజేయు వ్యక్తులలో క్యూరర్ ఒకరు కాబట్టి, అయన వంట చెరకు ఆదాచేయు పద్ధతులను తెలుసుకునేట్లు చేయండి.

క్యూర్ చేసే ప్రతిసారికి మీరు 30 శాతం దాకా ఆదా చెయ్యవచ్చు

బారన్ గోడ ప్రక్కనే వాయుప్రసారం కొరకు క్రిందను, పైన చిన్న రంధ్రములను ఏర్పాటు చేసి, బారన్ పైపుల పొడవు హెచ్చు చేసి, మీ వంట చెరకును సుమారు 30 శాతము వరకు ఆదా చేసే కొత్త రకమైన బారన్ నిర్మాణ పథకాలు కూడా ఉన్నాయని గుర్తుంచుకోండి. వివరాలకు ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ, రాజమండ్రి-2 వారి పరిశోధన శాఖకు వ్రాయండి.



మీరు వంట చెరకును ఆదా చెయ్యటం ద్వారా, స్వయంగా లాభం పొందటమే కాకుండా దేశానికి కూడా లాభం చేకూరుస్తున్నారు.

పూర్తి సమాచారం కోసం ఐ ఎల్ టి డి వారి విస్తరణ శాఖను గాని, రాష్ట్ర వ్యవసాయ శాఖను గాని సంప్రదించండి.

పొగాకు పండించే రైతుల సదుపాయం కోసం

ఐ ఎల్ టి డి
ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

వారిచే ప్రచురింపబడినది

మార్కాపురం మున్సిపాలిటీ

ప్రకటన

1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని 88 వ సెక్షన్ క్రింద నోటిఫికేషన్.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని 88 వ సెక్షన్ క్రింద అడ్వర్‌టైజ్‌మెంటు పన్ను మార్కాపురం మున్సిపల్ ఏరియాలో 81 మరియు 118 సెక్షనుల మేరకు యీ క్రింది షెడ్యూలులో వివరించిన రేట్ల ప్రకారము తేదీ 11—7—73 గల తమ 68 నెంబరు గల తీర్మానములో ఆమోదించి యున్నారు. సదరు కౌన్సిల్‌వారి తీర్మానము ప్రకారము సదరు షెడ్యూలులో వివరించిన రేట్ల ప్రకారం అడ్వర్‌టైజ్‌మెంటు పన్నులు విధించి వసూలుచేయు ఉద్దేశమును తెలియజేయుచూ 13—11—73 తేదీన గల ఆంధ్రప్రభ దినపత్రికలో ప్రకటించుచూ సదరు పన్నులు విధించి వసూలు విషయమై ఎవ్వరికైనా అభ్యంతరములుగాని సూచనలుగాని నోటిఫికేషన్ ప్రకటన తేదీ తర్వాత ముప్పది దినములలో మున్సిపల్ కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసరుగారికి అందవలసినదిగా ప్రకటించియున్నారు. కాని సదరు ప్రకటన తేదీ లగాయతు 30 దినములలో ఎలాటి సలహాలుగాని అభ్యంతరములుగాని మున్సిపల్ కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసరుగారికి వచ్చియుండలేదు. అందుచేత కౌన్సిలువారు తేదీ 28—12—73 గల 167 రు తీర్మానములో సదరు షెడ్యూలులో నిర్ణయించిన రేట్ల ప్రకారము అడ్వర్‌టైజ్‌మెంటు పన్ను తేదీ 1—4—74 నుండి విధించి వసూలు చేయవలసినదిగా [illegible] తీర్మానించియున్నారు.

కావున యీ క్రింది షెడ్యూలులో వివరించిన రేట్ల ప్రకారము 1—4—74 తేదీ మొదలు మరల ప్రకటించువరకు పన్ను విధించి వసూలు చేయబడునని ఇందుమూలముగా సర్వజనులకు తెలియజేయడమైనది.

మున్సిపల్ ఆఫీసు
మార్కాపురం.
15 1 74

(సం) కె ఆంజనేయులు,
మున్సిపల్ కమిషనర్
మార్కాపురం.

షెడ్యూలు

	వివరము	సంవత్సరమునకు విధింప నిర్ణయించిన పన్ను రేటు
	భూమి మీద, భవనములపైన గోడల మీద, కొయ్యల మీద ప్రేములపైన స్తంభములమీద కట్టబడినవి వగైరాలమీద దీపాలంకరణలేని ప్రకటనలు	
(ఎ)	ఒక చ. మీ. పరిమాణములోపున	రు. 10 00
(బి)	ఒక చ.మీ. మించి 2½ చ.మీ. పరిమాణములోపున	10.00
(సి)	ప్రతి అదనపు 2½ చ.మీ. అందలి భాగమునకు	15 00
2.	[illegible] గుర్రములతో లేక [illegible] లాగబడే [illegible] మనుష్యులచే [illegible] లాగబడు [illegible] మోయబడు దీపాలంకరణ లేని ప్రకటనలు	
(ఎ)	2 చ. మీ. పరిమాణము లోపున	20 00
(బి)	ప్రతి అదనపు 5 చ. మీ. లేక అంతకు తక్కువ	60.00
3.	[illegible] మోయబడు దీపాలంకరణతో కూడిన ప్రకటనల బోర్డులకు	30 00
(ఎ)	3 చ. మీ వరకు	120 00
(బి)	ప్రతి అదనపు 3 చ. మీ. లేక అంతకు తక్కువ	100 00
4.	ఎదురుపైపుల మనుష్యులచే మోయబడు దీపాలంకరణ లేని ప్రకటనల బోర్డులకు	
(ఎ)	ఒక చ మీ విస్తీర్ణము మించని ప్రతి ఒక బోర్డునకు	15.00
(బి)	ఒక చ మీ. మించి 2½ చ. మీ విస్తీర్ణములోపు గల ప్రతి బోర్డునకు	25.00
(సి)	ప్రతి ఒక బోర్డునకు అదనపు ఒక చ. మీ. లేక అందలి భాగమునకు	12.00
5.	ఎదురుపైపుల మనుష్యులచే మోయబడే దీపాలంకరణగల ప్రకటనల బోర్డులకు	
(ఎ)	ఒక చ మీ విస్తీర్ణము మించని ప్రతి ఒక బోర్డుకు	20.00
(బి)	ఒక చ మీ విస్తీర్ణము మించి 2½ చ. మీ. విస్తీర్ణములోపు గల ప్రతి ఒక్క బోర్డుకు	50.00
(సి)	ప్రతి అదనపు ఒక చ మీ. లేక అందలి భాగమునకు	15.00
6.	భూమిమీద, ఇండ్ల గోడలపైన, భవనములమీద, (ప్రేములపైన) స్తంభములపైన, గోడలమీద, వృక్షములమీద కట్టబడిన వగైరాలమీద దీపాలంకరణగల ప్రకటనలు.	
(ఎ)	0.20 చ మీ పరిమాణములోపున	10.00
(బి)	0.20 చ మీ మించి 0.50 చ మీ పరిమాణము లోపున	25.00
(సి)	0 50 చ మీ మించి 2.50 చ. మీ పరిమాణము లోపున	35.00
(డి)	ప్రతి అదనపు 2.50 చ.మీ లేక అందలి భాగమునకు	30.00
7.	పబ్లిక్ ప్రదేశములలో లాంతరు స్లైడ్సు ద్వారాగాని, అటువంటి ఏ యితర సాధనములవల్లగాని ప్రజలకు తెరపై ప్రదర్శించబడు ప్రకటనలకు, సినిమాహాల్సులోని ప్రకటనలకు	
(ఎ)	1 స్లైడు రంగులులేని మరియు రంగులు కలిగి ప్రతి స్లైడుకు	80.00
	2 చిన్న ట్రయిలరు ఫిలింతోసహా 150 చ మీ వరకు	110.00
	3 చిన్న ట్రయిలర్ ఫిలింతోసహా 150 చ మీ. మించి 300 చ మీ వరకు	320 00
	4. పెద్ద ట్రయిలర్ ఫిలింతోసహా 300 చ. మీ మించి ప్రతి అదనపు 150 చ మీ లేక అందలి భాగమునకు	150 00
(బి)	0 50 చ మీ మించి 2½ చ. మీ. పరిమాణము లోపున	70.00
(సి)	ప్రతి అదనపు 2½ చ మీ లేక అందలి భాగమునకు	60.00
8.	వీధులలో కట్టబడిన ప్రేలాడదీయు దీపాలంకరణ లేని ప్రకటనలు	
(ఎ)	ఒక చ మీ పరిమాణములోపు	10.00
(బి)	ఒక చ మీ మించి 2½ చ.మీ పరిమాణములోపున	20 00
(సి)	ప్రతి అదనపు 2½ చ మీ లేక అందలి భాగమునకు	10.00
	షరా కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్‌గారిచే చూపబడిన క్రమణంల పన్నుగాక 8 వ అయిటమునందు చూపబడిన పన్ను అదనము	
9.	అడ్వర్‌టైజరు పేరుగలిగి అద్దెకు యివ్వబడును అని వ్రాసి దీపాలంకరణ లేని ఖాళీ ప్రకటనల బోర్డులు వుంచుటకు	
(ఎ)	ఒక చ మీ పరిమాణములోపు	6 00
(బి)	ఒక చ మీ మించి 2½ చ మీ పరిమాణములోపు	10 00
(సి)	ప్రతి అదనపు 2½ చ మీ లేక అందలి భాగమునకు	9 00
10	వేలము జరుగు ప్రదేశముకోలి బోర్డులు కాకుండా వేలము జరుగు ప్రదేశముయొక్క పరిసర ప్రాంతములో ఒకటి మున్సిపల్ లాంపు పోస్టునకు ఒకటి, వెరసి రెండు బోర్డులు అంతకు మించకుండా పెట్టుకొనుటకు వేలముదారులకు పర్మిషన్ యిచ్చుటకు	120 00
	షరా: (మున్సిపల్ లాంపు పోస్టునకు బోర్డు తగిలించినందుకయ్యే అద్దె మినహా)	
11.	అచ్చు వేయబడిన ప్రకటనలు ప్రదర్శించినందులకు	
(ఎ)	60 90 సెం మీ x 91 44 సె మీ	
	మొదటి వందకు	50.00
	తరువాత వందకు	25 00
	ప్రతి అదనపు వందకు	20 00
(బి)	పై సైజుల కంటే పెద్ద ప్రకటనలకు దామాషా ప్రకారము రేట్లు నిర్ణయించబడును	

మున్సిపల్ ఆఫీసు,
15-1-74

(సం.) కె. ఆంజనేయులు,
యం ఎ హెచ్ డి సి
మున్సిపల్ కమిషనర్ మరియు స్పెషల్ ఆఫీసరు
మార్కాపురం

లక్షా 20 వేల వ్యవసాయ కార్మికసంఘ సభ్యత్వం

రెండు లక్షల లక్ష్యం సాధించాలని ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ నాయకుల విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 18

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం ఈనెల 10 వ తేదీ వరకు 1 20 000 లకు పైగా చేరినట్లు కార్యాలయానికి సమాచారం అందిందని ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు కొండ్రుసుబ్బారావు గుజ్జుల యల్లమందారెడ్డిలు ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు ఫిబ్రవరి 15 లోగా రెండు లక్షలకుపైగా చేర్పించాలని కోరారు

వారి ప్రకటనలో యింకా యిలా వుంది

సభ్యత్వం చేర్పించిన దానిలో 106683 మందికి సంబంధించిన సభ్యత్వ రుసుం ఆఫీసుకు చేరింది ఈ సంవత్సరం రెండు లక్షలకు పైబడి సభ్యత్వం చేర్పించాలని నిర్ణయించడమైనది కాని యింతవరకు సగానికి పైబడి మాత్రమే చేరాయి. నిజంగా కోటా పూర్తిగాక పోవటానికి ప్రధాన కారణం మన ఉద్యమం బలంగావున్న జిల్లాలు తూర్పుగోదావరి పశ్చిమ గోదావరి కృష్ణా గుంటూరు, ప్రకాశం కరీంనగర్ వరంగల్ జిల్లాల కోటాలలో సగానికి తక్కువగా మాత్రమే చేర్పించారు.

ఇప్పటికి వరంగల్ 20 వేలు ఖమ్మం 1 వేలు సభ్యత్వం చేర్పించారు. తక్కిన దా[illegible] జిల్లాలు కూడా తృప్తికరంగానే చేర్పించారు

తెలంగాణలో [illegible] సభ్యత్వం [illegible] కామ్రేడ్స్ చెప్పుతున్నారు. ఇంకా అనేక జిల్లాలలో సభ్యత్వం చేర్పించటానికి గడువు పెంచాలని తీర్మానాలు కోరుతున్నాయి. ఈ పరిస్థితి దృష్ట్యా ఫిబ్రవరి 15 వ తేదీవరకు గడువు పొడిగించటం జరిగింది ఆరోజు ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం హైదరాబాదులో ఉదయం 9 గంటలనుండి సాయంత్రం [illegible] గంటలవరకు జరుగుతుంది. సభ్యత్వ కార్యక్రమం సమీక్షించటం జరుగుతుంది. ప్రదేశ్ కేంద్రానికి రుసుం చెల్లించవలసిన సభ్యత్వం గుర్తించబడదు

కార్యకర్తలంతా కదిలి సభ్యత్వాన్ని సకాలంలో చేర్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి

వి పి. నాయక్ అభిప్రాయం

బొంబాయి, జనవరి 17

మహారాష్ట్ర ఉపఎన్నికల్లో 4 స్థానాల్లో కాంగ్రెస్ ఓటమి చెందడాన్ని కాంగ్రెస్ అనుసరిస్తున్న సోషలిస్టు విధానాలకు అవమానంగాకాని లేక ప్రతిపక్ష పార్టీల సిద్ధాంతాలకు విజయంగాగాని భావించరాదని నేడిక్కడ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ అన్నారు

కాంగ్రెస్ ఓడిపోవడానికి కారణం కొంతమంది ఓటర్లు నిత్య జీవితావసరాల వస్తువుల కొరత, ధరల పెరుగుదలకు అసంతృప్తి చెంది ఓటింగ్‌లో పాల్గొనలేదని మరికొంత మంది కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు చేయటం జరిగిందని ఆయన చెప్పారు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రగతిశీల సోషలిస్టు విధానాలను దేశంలో ప్రత్యేకించి మహారాష్ట్ర ప్రజలు బలపరుస్తున్నారని దృఢంగా నమ్ముతున్నానని అన్నారు.

పార్లమెంటరీ కమిటీల చర్చలు

అయిదవ ప్రణాళిక ముసాయిదాపై

న్యూఢిల్లీ, జనవరి 1[illegible]

అయిదవ ప్రణాళిక ముసాయిదాపై పార్లమెంటు సభ్యులతో కూడిన అయిదు కమిటీలు నేడు చర్చలు ప్రారంభించాయి

రాజ్యసభ సభ్యులు శ్రీ మనూభాయ్‌షా అధ్యక్షతన సమావేశమైన కమిటీ విధానాలు వనరుల కేటాయింపు పై చర్చలు ప్రారంభించింది

లోక్‌సభ సభ్యులు శ్రీ శ్యామానందన్ మిశ్రా అధ్యక్షతనగల కమిటీ పరిశ్రమలు, విద్యుత్ రవాణా శాస్త్రీయ సాంకేతిక పరిశోధనలు తదితరాలపై చర్చలు ప్రారంభించింది.

లోక్‌సభ సభ్యులు శ్రీ దర్బారాసింగ్ అధ్యక్షతనగల కమిటీ వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తదితరాలను చర్చిస్తున్నది.

రాజ్యసభ సభ్యులు శ్రీ డి ఎ అహ్మద్ అధ్యక్షతన గల కమిటీ సోషల్ సర్వీసులు విద్య ప్రణాళిక తదితరాలపై చర్చలు ప్రారంభించింది

అన్నికమిటీ సమావేశాలకు ప్రణాళికా శాఖ స్టేట్‌మంత్రి శ్రీ మోహన్‌ధారియా హాజరయారు

కమిటీల నివేదికను పార్లమెంటు సభ్యులందరికీ పంపిపెట్టడం జరుగుతుంది.

నేపా మిల్స్‌లో ఉత్పత్తి పెంపుకు చర్యలు

న్యూఢిల్లీ జనవరి 18

నేపామిల్స్‌లో న్యూస్‌ప్రింట్ ఉత్పత్తి పెంపుదలకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది నేపా మిల్స్‌లో ప్రస్తుతం సగటున రోజుకు 200 టన్నుల న్యూస్‌ప్రింట్ ఉత్పత్తి అవుతున్నది ఆ వుత్పత్తిని ఈ సంవత్సరం అదనంగా 250 టన్నులకు పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది

నేపా మిల్స్ చైర్మన్ శ్రీ దాస్‌గుప్తా నేడిక్కడ ఈ విషయం వెల్లడించారు

నేపామిల్స్ ఉత్పత్తిని 600 టన్నులకు పెంచడానికి చేసిన ప్రతిపాదనను 5 వ ప్రణాళికలో చేర్చడం జరుగుతుందని తెలిపారు.

నేపా మిల్స్‌ను విస్తరించడానికి తీసుకుంటున్న చర్యలను ప్రస్తావిస్తూ రోజువారీ ఉత్పత్తి 600 టన్నులకు పెరగాలంటే కనీసం రు 30 కోట్లు అదనపు పెట్టుబడులు పెట్టవలసి వుంటుందని చెప్పారు ప్రస్తుతం నేపా మిల్స్‌లో 2400 మంది పని చేస్తున్నారని, గత సంవత్సరం మిల్లు యాజమాన్యం కార్మికులకు 32 శాతం బోనస్ ప్రకటించిందని తెలిపారు

కమ్యూనిస్టు అభ్యర్థుల జాబితాకు తుదిరూపం

జనవరి 23, 24 తేదీలలో

పుదుచ్చేరి, జనవరి 17

పుదుచ్చేరి శాసనసభ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల జాబితాకు తుదిరూపం యివ్వటం కొరకై పుదుచ్చేరి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం కమ్యూనిస్టు సమితి సమావేశాలు జనవరి 23 24 తేదీలలో జరుగుతాయి

తమిళనాడు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం కళ్యాణసుందరం సమావేశానికి హాజరవుతారు

ఫిబ్రవరి 24 వ తేదీన జరిగే ఎన్నికలలో అన్నా డి యం కె తో కుదుర్చుకున్న ఎన్నికల అవగాహన మేరకు కమ్యూనిస్టు పార్టీ ఐదు శాసనసభసీట్లకు పోటీచేస్తుంది

జనవరి 2[illegible] వ తేదీన గాని, జనవరి 26వ తేదీన జరిగే బహిరంగసభలోగాని అభ్యర్థుల పేర్లు ప్రకటించబడతాయి ఆ సభలో అన్నా-డి యం. కె ప్రధాన కార్యదర్శి శ్రీ యం జి రామచంద్రన్ ప్రసంగిస్తారు

అన్నా డి యం కె అభ్యర్థులు 22 మంది పేర్లు అదే సభలో ప్రకటించబడతాయి

ఫిబ్రవరి 24న కోయంబత్తూరు ఉపఎన్నికలు

మద్రాస్ జనవరి 17

కోయంబత్తూర్ పార్లమెంటు నియోజకవర్గంలోను, కోయంబత్తూరు శాసనసభ పశ్చిమ నియోజకవర్గంలోను ఫిబ్రవరి 24 వ తేదీన ఎన్నికలు జరుగుతాయని, ఎన్నికల కమిషన్ నేడు ప్రకటించింది

నామినేషన్ల దాఖలుకు జనవరి 28 వ తేదీ, స్క్రూటినీ 29 వ తేదీ ఉపసంహరణకు జనవరి 31 వ తేదీగా ఎన్నికల కమిషన్ నిర్ణయించింది.

యు. పి. గవర్నర్ నోటిఫికేషన్

లక్నో జనవరి 17

శాసనసభకు సభ్యులను ఎన్నుకోవటానికిగా యు.పి గవర్నర్ శ్రీ అక్బర్ అలీఖాన్ నేడు ఉత్తర్వు జారీచేశారు

నామినేషన్ల దాఖలుకు జనవరి24, స్క్రూటినీ జనవరి 25, ఉపసంహరణ జనవరి 28వరకు గడువుగా నిర్ణయించారు

ఫిబ్రవరి 21 26 తేదీల్లో పోలింగు జరుగుతుంది ఎన్నికలు మార్చి 7 వ తేదీతో ముగుస్తాయని ఆ నోటిఫికేషన్‌లో తెలియజేయబడింది.

ట్యూనిస్ జనవరి 17

అల్జీరియా మొరాకో [illegible] భిన్నంగా లిబియాలో తమదేశం విలీనీకరణ జరగబోదని ట్యునీసియా నూతన విదేశాంగ మంత్రి హబీబ్ ఛట్టి అన్నారు

అభిరామ కాటన్ మిల్లును తక్షణమే తెరిపించాలి

జిల్లా కలెక్టరుకు కార్మిక నాయకుల విజ్ఞప్తి

సూళ్ళూరుపేట జనవరి 17

ఈ నెల 12 వ తేదీనుండి అక్రమంగా మూసివేయబడిన అభిరామ కాటన్ మిల్లును తక్షణమే తెరిచే విధంగా చూడాలని నెల్లూరు జిల్లా కలెక్టరును యీ నెల 16 వ యూనియన్ అధ్యక్షులు శ్రీ పి రామకోటయ్య, మాజీ శాసన సభ్యులు శ్రీ స్వర్ణ వేమయ్యలు కలుసుకొని విజ్ఞప్తి చేశారు 17 వ తేదీ ఉదయం శ్రీ రామకోటయ్య యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ కరుణయ్య కలెక్టరును కలుసుకొని కార్మికులకు తక్షణమే మేనేజ్‌మెంటు వేతనాలు చెల్లించే విధంగా చూడాలని కోరారు.

మిల్లును తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు

ఈనెల 13 న శ్రీ రామకోటయ్య, శ్రీ కరుణయ్య శ్రీ సి వి సుబ్బయ్య డి ఆర్ ఓను గూడూరు అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటును, గూడూరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టరును కలుసుకొని మేనేజిమెంటు అనుసరిస్తున్న దుష్ట విధానాలను వివరించారు. జనవరి నెల మొదటిపక్షం రోజుల వేతనాలు యివ్వాలని డిమాండ్ చేస్తూ [illegible] కార్మికులు ఫ్యాక్టరీకి వెళ్ళారు అయితే అక్కడ రిజర్వు పోలీసులు తప్ప ఎవరూ లేరు మేనేజ్‌మెంటుకు తలుపులు పెట్టి తమ వేతనాలు చెల్లించే విధంగా చూడాలని కార్మికులంతా తహసీల్దారును కలుసుకొని కోరారు.

మిల్లును తక్షణమే తెరవాలని డిమాండ్ చేస్తూ కార్మికులు మన్నారుపోలూరు గ్రామంలోనూ, సూళ్ళూరుపేటలోను ప్రదర్శన జరిపారు

ఫ్యాక్టరీ పరిస్థితి

ఈ ఫ్యాక్టరీ చట్టాలను సమూలంగా ఉల్లంఘించి కార్మికులను దారుణంగా దోచివేస్తూ ప్రతి సంవత్సరం లక్షలాదిరూపాయల లాభాలను గుంజుతున్నది

ఈ కాటన్ మిల్లు 1934 లో స్థాపించబడింది యస్ శివలింగం చెట్టియార్ దీనికి మేనేజింగ్ డైరెక్టరు ఈమిల్లులో కార్మికులు రోజుకు 12 గంటలపని చేయాలి ఓవరుటైం వేతనం ఆదివారం సెలవు పండుగ సెలవులు పండుగ ఫ్యాక్టరీ యాక్టు ప్రకారం యివ్వవలసిన ఎరన్డ్ లీవులేదు ఏడాదిలో మొత్తం రెండు రోజులుమాత్రమే సెలవు వేతనాలు కనిష్ఠంగా వున్నాయి సుమారు 400 మంది కార్మికులు పనిచేయవలసిన యీ మిల్లులో 140 మందితోనే పని జరిపించుతున్నారు చెట్టియార్ ఈ 140 మందిలో పదేండ్లలోపు పిల్లలు 1[illegible] మంది వున్నారు. చిటికీ మాటికీ డిస్మిసు ఈరకంగా పదేండ్లు జరిగింది ఈ బాధలు పడలేక యూనియన్ [illegible] వర్కర్లందరు అతిరహస్యంగా యూనియన్ ఏర్పాటు చేసుకున్నారు ఇది మేనేజిమెంటు పసిగట్టి 12 1.74 సాయంత్రం కార్మికులను ఒక్కొక్కరినే పిలిచి తెల్ల కాగితాలమీద సంతకాలు చేయవలసిందిగా అడిగింది కార్మికులు ఒప్పుకోలేదు ఈ అక్రమాన్ని వ్యతిరేకిస్తూ మొత్తం వర్కర్లంతా వెలుపలికి వచ్చేశారు

యజమానికి దిక్కుతోచలేదు కారువేసుకొని అప్పటికప్పుడే మద్రాసువెళ్ళిపోయారు మిల్లులో రిజర్వుపోలీసు కాపలా పెట్టించారు 12 1 74 సాయంత్రం 3 గంటల తర్వాత యింతవరకు మిల్లు సైరను మ్రోగలేదు 13 14 పండుగలు అనుభవించి కార్మికులంతా 15 వ ఉదయం యథాప్రకారం పనులకు హాజరైనారు, యజమానులు మిల్లు గేట్లుమూసివేశారు ఎవ్వరినీ లోనికి రానీయలేదు

ఈ సందర్భంలో మిల్లు సమీపంలోనే 13 సాయంత్రం ఒక జనరల్ బాడీ మీటింగు 14 సాయంత్రం ఒక జనరల్ బాడీ మీటింగు 14 రాత్రి సూళ్ళూరుపేటలో ఒక గొప్ప బహిరంగసభ జరిగాయి. పై మూడు సభలకు శ్రీ పి. రామకోటయ్య అధ్యక్షత వహించారు 14 న జరిగిన జనరల్ బాడీలోనూ బహిరంగసభలోనూ శ్రీ పి రామకోటయ్య, చిత్తూరుజిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ కె కృష్ణారెడ్డి, తిరుపతి కాటన్‌మిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ టి. సుబ్రహ్మణ్యశెట్టి, తమిళనాడు ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ ఎ. శ్రీనివాసన్, [illegible] బ్యాటరీ కార్మికసంఘం నాయకులు శ్రీ [illegible] ప్రసంగించారు. కార్మిక వర్గ ఐకమత్యాన్ని పట్టుదలను ప్రశంసిస్తూ తమ న్యాయమైన కోర్కెలు సాధించుకునేవరకు యీ పట్టుదలను విడువరాదని, ప్రభుత్వం వెంటనే యీ కార్మికుల కోర్కెలను యజమానులచే అంగీకరింప చేయాలని నాయకులు అందరూ ఉద్బోధించారు. కార్మికులు అంతా మిక్కిలి ఉత్సాహంగా వున్నారు.


నేడే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!
❊విజయవాడ నవరంగ్ డి.ఎం
❊గుంటూరు లీలామహల్
❊నెల్లూరు వెంకటేశ్వర
❊రాజమండ్రి వెంకటనాగదేవి
దుబ్బ ఫిలింస్
ఫాగున్
ధర్మేంద్ర-జయభాదురి
ఓంప్రకాష్-విజయ అరోరా
[illegible] వహీదా రెహమాన్
దర్శక-నిర్మాత రాజేంద్రసింగ్‌బేడి
సంగీతం: ఎస్ డి. బర్మన్

శ్రీ అనంతలక్ష్మీ ఆర్ట్ పిక్చర్స్
ప్రేమలు పెళ్ళిళ్ళు
2 వ వారం
దర్శకత్వం వి మధుసూదన రావు
నిర్మాత డి భాస్కరరావు
అన్నపూర్ణ ఫిలిమ్స్ రిలీజ్

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ సి. రాఘవాచారి, ముద్రణ: [illegible] ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ- 520004 R.No. 1138/57